డి -వాటరింగ్ ప్రక్రియ పనులు వేగవంతం

- నిరంతరాయంగా కొనసాగుతున్న సహాయక చర్యలు
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధి కారులతో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఆది వారం సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ టన్నెల్‌లోని డీ- 1, డీ- 2 ప్రదేశాలలో మట్టి తవ్వ కాల, ఊట నీటిని బయటకు పంపే ప్రక్రియ నిరంతరాయంగా వేగంగా జరుగుతున్నాయన్నారు.సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సహాయక చర్యలు చేపడుతున్నట్లు, జిల్లా కలెక్టర్ తెలిపారు. టన్నెల్‌లో నీ అత్యంత ప్రమాద ప్రదేశంగా భావిస్తున్న ప్రాంతంలో తప్పా మిగిలిన ప్రదేశాలలో సహాయక పనులను వేగవంతం చేసినట్లు వివరించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు సంఘటన జరిగిన నాటి నుంచి అవిశ్రాంతంగా ప్రతికూల పరిస్థితుల్లో 24 గంటల పాటు సహాయక చర్యలలో పాల్గొంటు టన్నెల్ లోపల ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు జిల్లా యంత్రాంగం,సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్న తీరును జిల్లా కలెక్టర్ అభినందించారు.టీబీఎం కత్తిరించిన భాగాలను పక్కకు తొలగిస్తూ వాటర్ జెట్ ద్వారా బురదను తొలగిస్తూ, ఎస్కవేటర్ల ద్వారా మట్టిని కన్వేయర్ బెల్ట్, గుండా బయటికి తరలించే ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ ,దక్షిణ మధ్య రైల్వే బృందాలు నిరంతరం శ్రమిస్తున్నట్లు వివరించారు. ప్రమాద ప్రదేశం వరకు పూర్తిస్థాయిలో విద్యుత్తు ,వెంటిలేషన్, పనులను పునరుద్ధరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో, ఎన్‌డిఆర్ఎఫ్, అధికారులు డాక్టర్ హరీష్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, అన్వి రోబోటిక్స్ , జే పి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసం పోరాడాలి : ఐఎన్టీయూసీ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

కార్మికులందరం ఏకమై హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాడాలని ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి కె. బోరింగ్ శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో నర్సింగ్ హోం ఆల్ వర్కర్స్ యూనియన్ సమావేశం ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్,ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు బాబుమియా మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల్లో పనిచేసే నర్సులందరూ యాజమాన్యాలకు భయపడకుండా తమ హక్కుల కోసం ఐఎన్టీయూసీ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.జిల్లాలో అన్ని ప్రైవేట్ నర్సింగ్ హోంలు, ప్రైవేట్ క్లినిక్ లలో పనిచేసే వర్కర్లు శ్రమదోపిడీకి గురవుతున్నారని అన్నారు.రోజుకు కేవలం 6 గంటలు పనిచేయాల్సి ఉండగా యాజ మాన్యాలు 8 గంటల నుంచి 10 గంటల వరకు పని చేయిం చుకుంటున్నారని అన్నారు.ఏడాదికి 15 రోజులు సెలవులు ఇవ్వడం లేదన్నారు. నర్సింగ్ హోం వర్కర్లకుఐఎన్టీయూసీ అండగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు శ్రీనివాసులు, ఆంజనేయులుగౌడ్,మనోహర్, నాగరాజు, సంతోష్, శేబర్, రవీందర్ రెడ్డి ,తెలంగాణ ప్రైవేట్ హాస్పిటల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కాశపోగు ప్రసాద్,జిల్లా ఆధ్యక్షులు శ్రీనివాసులు, అంజనేయులు,శివాని, మనీషా తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజనం



నవతెలంగాణ-మహబూబ్ నగర్ డెస్క్

నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుంచి, తండాల నుంచి దాదాపు 70 గ్రామాల నుంచి వచ్చే ప్రజల కొరకు జేకే జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి ఆధ్వర్యంలో ఉచిత భోజనం చేశారు. 29వ వారం విజయవంతంగా ముగిసి ందన్నారు. అదే విధంగా దీంతో పాటు ఉదయం 6 గంటలకు ఫతేపూర్ మైసమ్మ దేవాలయ ప్రాంతం దగ్గర కోతులకు పండ్లు, కూరగాయలను ఆహారంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేకే ట్రస్ట్ డైరెక్టర్,మండల వ్యాపార సంఘ అధ్యక్షులు సుధాకర్ చారి, నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు, పుట్టోనిపల్లి లోకేష్, నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ వైస్ చైర్మన్ టంకర నిరంజన్, జేకె ట్రస్ట్ డైరెక్టర్ హృదయ్ పవిత్ర చారి,పుట్టి మహేష్ కుమార్,నాగలింగం,రఘు, నరేష్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై పాలాభిషేకాలు..



నవతెలంగాణ-గండీడ్

మండలంలోని సాలార్ నగర్ గ్రామంలోఆదివారం ఎస్సీ వర్గీకరణ అమలు చేసినందుకుగాను ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పకులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఉప సీఎం బట్టి విక్రమార్క,ఎమ్మెల్యే డాక్టర్. రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలా భిషేకం చేశారు.కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి నరసింహారావు ,ఉమ్మడి పాల మూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిద్యాల్ బోరు కృష్ణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆశన్న, పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి,గుండాల చెన్నయ్య, గ్రామ యువకులు పి.శ్రీనివాస్,రాజు కృష్ణయ్య రాములు గౌడ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు చలో హైదరాబాద్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ వర్కర్స్ యూనియన్ ఆశ సంఘము సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఆశా యూనియన్ నాయకురాలు సావిత్రి, యాదమ్మ, పద్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీలో చర్చించి ఆశాలకు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల జీతం అమలు పరచాలన్నారు.అదనపు పనులు రద్దుచేసి, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాటిటీ, పెన్షన్ ఇవ్వాలని సంబంధం లేని పనులు ఆశాలకు చెప్పరాదన్నారు. ఏఎన్ఎం చేసిన ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించి ఏఎన్ఎమ్స్ గా తీసుకోవాలని కోటి కమిషనరేట్ ఆఫీస్ జరుగు ధర్నాకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

సోమవారం | మార్చి 24, 2025 | www.navatelangana.com

అకాల వర్షానికి మామిడి రైతుల విలవిల

- వడగళ్ల వాన- నేల రాలిన మామిడికాయలు

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల మండలం క్రిష్టారం గ్రామంలో ఆదివారం కురిసిన వడగళ్ల వర్షానికి రైతు కిష్టారం గోపాల్ రెడ్డి తనకున్న 8 ఎకరాల మామిడి తోటలో వడగళ్లతో కూడిన వర్షానికి మామిడికాయలన్నీ రాలిపోయాయని రైతు గోపాల్ రెడ్డి అన్నారు. తనకున్న మామిడి తోట పూత బాగా కాసి కాయలు బాగా పడితే తనకు మామిడి పంట ద్వారా ఆదాయం వచ్చే దన్నారు. దాంతో కుటుంబం అవ సరాలు తీరేవన్నారు. మామిడికాయాలు రాలి పోవడంతో తనకు తీరని నష్టం జరిగిందన్నారు.

యువతరానికి భగత్ సింగ్ స్ఫూర్తి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్
- ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి
- స్వతంత్ర పోరాటయోధులు భగత్ సింగ్



మహబూబ్ నగర్‌లో..

నవతెలంగాణ- మహబూబ్ నగర్

దేశ స్వతంత్ర పోరాటంలో సంపూర్ణ స్వతంత్రం సాధించాలనే లక్ష్యంతో చిన్న వయసులో వీరోచిత పోరాటం చేసినందుకు ఉరి తీయబడి, శతాబ్ద కాలం కావస్తున్న నేటి యువతరానికి ప్రజలకు భగత్ సింగ్ ఒక స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగలసాగర్ అన్నారు. ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం నుంచి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా, ఆర్అండ్ బి గెస్ట్ హౌస్, న్యూటన్ రాజేంద్రనగర్ మీదుగా భగత్ సింగ్ విగ్రహం వరకూ ర్యాలీ చేశారు.అనంతరం భగత్ సింగ్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యులు సాగర్, ఏ రాములు, కిల్లె గోపాల్, ఆర్.రాంరెడ్డి, కురుమూర్తి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తీగల సాగర్ మాట్లాడుతూ సుమారు శతాబ్దం కావస్తుందన్నారు. భగత్ సింగ్ ఆలోచనలు, సిద్ధాంతాలు నేడు సమాజానికి అవసరంగా ఉన్నాయన్నారు. ఆయన చాలా స్పష్టంగా సంపూర్ణ స్వాతంత్రం కావాలని కోరారన్నారు. స్వాతంత్రం, సమానత్వం, సౌభ్రాతృత్వం, సోషలిజం, కుల మతాలకు అతీతంగా ఉన్నతమైన సమాజం ఏర్పడాలని ఆ సమాజం సోషలిజంలోనే సాధ్యమ వుతుందన్నారు. దేశానికి స్వాతంత్రమే వస్తే సరిపోదని నూతన సమాజం నిర్మాణం కావాలని రష్యాలో సోషలిస్టు విప్లవం రావడంతో ఆ స్ఫూర్తితో ఆయన భారతదేశంలో హిందుస్థాన్ సోషలిస్ట్ అసోసి యేషన్ ఏర్పాటు చేసి ప్రజల జీవితాల మార్పు కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడని గుర్తుచేశారు.నేడు అధికారంలో ఉన్న బిజెపి పాలకులు తిరోగమన విధానాలు, అమెరికా అనుకూల విధానాలు అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగి భారతదేశాన్ని ట్రంప్ కు పాదాక్రాంతం చేశాడని ఆయన విమర్శించారు. భగత్ సింగ్ స్ఫూర్తితో భారతదేశంలో సమసమాజ నిర్మాణానికి కృషిచేశారన్నారు.బీజేపీ మతోన్మాద విధానాలను మానుకోవాలని హితవు పలికారు.సీఐటీయూ జిల్లా కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని చిన్నపిల్లలకు వ్యాసరచన, మిమిక్రీ, పాటలు, ఆటలు తదితర పోటీలు నిర్వహించి బహు మతులు అందజేశారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ,సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, ఆర్ రామ్ రెడ్డి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవె ల్లి కురుమూర్తి, టౌన్ కార్యదర్శి బి చంద్రకాంత్, జి.రాజ్ కుమార్, ఖమర్అలీ కలమంద రామదాసు, కిష్టయ్య, వల్లవాపురం జనార్ధన్, ఖాజమైన ఆది విష్ణువర్ధన్, జహంగీర్, శ్రీనివాస్ ప్రశాంత్, భరత్,భాస్కర్ పాల్గొన్నారు.

జడ్చర్ల : జడ్చర్ల మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ



గండీడ్‌లో..

రాములు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ.. బైకు ర్యాలీని.. జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా నాయకులు పి. జగన్, సీపీఐ(ఎం) కార్యకర్తలు జయరాములు, జంగయ్య, ఈర్లపల్లి యాదయ్య, సాయిలు, శ్యాంసుందర్, రమేష్ మహేష్ శేఖర్, కర్ణాకర్ ప్రసాద్, నాగయ్య శ్రీశైలం, కార్తీక్ తదితరులు ఉన్నారు.

గండీడ్ : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతిని కేవీపీఎస్,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం.కురుమయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్,రాజు గురు,సుఖదేవ్, చిన్న వయసులోనే తమ ప్రాణాలు బలిదానం చేశార న్నారు.కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు భీమయ్య ,కేవీపీఎస్ నాయకులు మహేందర్,డివైఎఫ్ఐ నాయకులు వెంకటేష్,రైతు సంఘం నాయకులు ఆంజ నేయులు,శ్రీను,బుచ్చయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

మహమ్మదాబాద్:భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శమని జిల్లా రైతు సంఘం కార్యదర్శి లక్ష్మయ్య,అవాజ్ జిల్లా అధ్యక్షులు సలీం అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎం. రాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండలకార్యదర్శి ఎం రాములు నాయకులు బాలకృష్ణయ్య, వెంకటయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా భగతసింగ్ 94వ వర్ధంతి నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య ,ఎం కురుమయ్య హాజరై మాట్లాడారు దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను బలిదానం చేశారన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయ కులు జంబూలయ్య, బొక్కి రాములు,అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీం,వ్యకాస మండల కార్యదర్శి ఎం రాములు, వెంకటయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

మహబూబ్‌నగర్ : భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖదేవ్‌లను అన్యాయంగా ఉరికంభం ఎక్కించారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు అన్నారు.



జడ్చర్లలో..

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్ లక్ష్మణ్, జిల్లా నాయకులు కృష్ణ, పవన్, మధు, నితిన్, శశి, అజయ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



మహమ్మదాబాద్‌లో..



హన్వాడలో..

భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-మహబూబ్ నగర్



విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు విద్యార్థి లోకం సిద్ధం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని క్లాక్‌టవర్ నుంచి బస్టాండ్ మీదగా భగత్ సింగ్ విగ్రహం వరకు వందల మంది ర్యాలీ నిర్వహించారు.ఈ సభలో ముఖ్య వక్త ఎన్‌వీఎస్ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ వెంకటయ్య (పరిమల్) సుశృత ప్రజా వైద్యశాల డాక్టర్ మధుసూదన్ పాల్గొని మాట్లాడారు.దేశ విముక్తి కోసం సామ్రా జ్యవాద కసాయితనాన్ని సవాల్చేసి, మృత్యువును ముద్దాడిన విప్లవకారులు భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్.వారు దేశ స్వాతంత్ర్యం కోసమే ఎంచు కున్నారన్నారు. దానిని సాధించడానికి వారు చూపిన తెగువ, త్యాగం, ధైర్యం, సామ్రాజ్యవాద వ్యతిరేకత నేటి మనదేశ విద్యార్థి, యువజన ప్రజలందరి హృదయాలలో చెరగని ముద్రను వేసిందన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చి అప్పటినుంచి విద్యలో మతోన్మాదాన్ని కాషాయకరణాన్ని జపించే ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగంగా నూతన విద్యా విధానం 20-20 తీసుకువచ్చి పూర్తిగా ప్రాథమిక విద్యను పేద మధ్య తరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర బీజేపీ ప్రభుత్వం చేస్తుందన్నారు. అదేవిధంగా రోజురోజుకీ నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందన్నారు. కావున భవిష్యత్తులో శాస్త్ర విద్యా విధానం కొరకై భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్ భరత్, జిల్లా ఉపాధ్యక్షులు నందు,శ్రీనాథ్ నాయకులు సాయి, శ్రీనాథ్, అరవింద్ ,నగేష్, తదితరులు పాల్గొన్నారు.



రైతులను నిండా ముంచిన వడగండ్ల వాన



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మండుటెండలు ఒకవైపు ఎండిపోతున్న గోర్లతో ఇబ్బంది పడుతున్న రైతులు చుక్క చుక్క నీరు పోగేసి పంటలను తడుపుతున్న పరిస్థితులలో శనివారం రాత్రి అకాల వర్షాలు అందులో వడగండ్ల వాన కురిసింది. జిల్లాలోని మహబూబ్‌నగర్ రూరల్ మండలం హన్వాడ ఫోర్ అడ్డాకుల మండలాలలో ఈదురు గాలులు వడగండ్ల వానతో వరి పంట వేసిన రైతులకు కన్నీళ్లు మిగిల్చింది. పెట్టిన పెట్టుబడి మట్టిలో పోసిన పన్నీర్ అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. విషయం తెలుసుకున్న అధికార పార్టీ ఎమ్మెల్యే మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రూరల్ మండలంలోని బొక్కనోళ్లపల్లి గ్రామంలో వడగండ్ల వానతో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించారు.

రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం: ఎమ్మెల్యే

గత రాత్రి కురిసిన అకాల వర్షాలకు మరియు వడగండ్ల వాన వలన భారీ ఎత్తున పంట నష్టం జరిగిందని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే గత రాత్రే అధికారులను అప్రమత్తం చేశారు. ఆదివారం మండలం లోని పలు గ్రామాల్లో నాయకులు, అధికారులు, భారీ ఎత్తున తరలి వచ్చిన రైతులతో కలిసి ఆయన అకాల వర్షాలకు పాడైన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులను ఆయన పరామర్శించారు. ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షాలవల్ల మహబూబ్ నగర్ మండలం లోని చౌదర్ పల్లి, జనుంపల్లి, బొక్కలోని పల్లి, జమిస్తాపూర్, రాంచంద్రాపూర్, మొత్తం 1520 ఎకరాల్లో పంటనష్టం జరిగిందని ఆయన తెలిపారు. అకాల వర్షాల వల్ల చేతికి వచ్చిన పంటను రైతులు నష్టపోయారని, ఇది చాలా బాధాకరం అని ఆయన అన్నారు. వెంటనే పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వా లని రెవెన్యూ, అగ్రికల్చర్ అధికారులను ఆయన ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తో మాట్లాడి పంటనష్టం పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు.మల్లు నర్సింహ్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, గోవింద్ యాదవ్, రాంపూర్ నర్సింహారెడ్డి, వెంకటేష్ యాదవ్, నాగిరెడ్డి, రైతులు రామచంద్రయ్య, యాదయ్య, సిద్దయ్య, శ్రీనివాసులు, దాసు , వెంకట్ రాములు యాదవ్, అశోక్, పాండురంగ రెడ్డి , నయాబ్ తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎఓ శృతి తదితరులు పాల్గొన్నారు.

రైతులది దిక్కుతోచని పరిస్థితి
మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు.మహబూబ్ నగర్ మండల పరిధిలోని బొక్కలోని పల్లి, రామచంద్రపూర్, తెలుగు గూడెం, జమిస్తాపూర్ తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నానని వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయినట్టు మహిళా రైతు జ్యోతి మాజీ మంత్రి ముందు ఆవేదన వ్యక్తం చేసింది. ఆమెకు మాజీ మంత్రి ఆర్థిక సహాయం అందించారు. వ్యవసాయ అధికారులకు ఫోన్ చేస్తే సెలవులో ఉన్నామని చెప్తున్నారని.. ఎవరు రాలేదని రైతులు మాజీ మంత్రి గారి దృష్టికి తీసుకురాగా వ్యవసాయ అధికారులకు ఫోన్ చేసి వెంటనే క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టం పై అంచనాలు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాసులు, రాజగోపాల్ యాదవ్, బొక్కలోనిపల్లి మాజీ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ తిరుపతయ్య యాదవ్, బొక్కలోనిపల్లి అధ్యక్షులు తిరుపతయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నయ్య యాదవ్, సీనియర్ నాయకులు ఉన్నారు.



పాలమూరు రెడ్డి సేవాసమితి అందరికీ ఆదర్శం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



పాలమూరు రెడ్డి సేవాసమితి అందరికీ ఆదర్శంగా నిలిచిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణం లోని రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్ హాల్ లో జరిగిన పాలమూరు రెడ్డి సేవా సమితి 23 వ వార్షి కోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనేక సేవా కార్యక్ర మాలు చేస్తూ పాలమూరు రెడ్డి సేవా సమితి ఉన్నత స్థాయిలో నిలిచిందని ఆయన చెప్పారు. పెద్దలను గౌరవిస్తూ, యువకులను ప్రోత్సహిస్తూ ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా గత 23 సంవ త్సరాల పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని రకాలుగా ముందుకు సాగడం అభినంద నీయ మన్నారు. పాలమూరురెడ్డి సేవా సమితి సేవలను అమోఘం అని ఆయన చెప్పారు.

రెడ్డి సేవా సమితి ఏది చేసినా అది సమాజానికి ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. గతంలో పాలమూరు రెడ్డి సేవా సమితి ఏర్పాటు చేసిన బాలికల హాస్టల్ ఇప్పుడు మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యాలయంగా సమాజానికి ఉపయోగ పడుతుందన్నారు. అక్కడ మొదటి బ్యాచ్ లో 280 మంది మహిళలకు వివిధ ట్రేడ్ లలో నైపుణ్య శిక్షణ ఇప్పించడం జరిగిం దన్నారు. వారు ఈ శిక్షణ పూర్తి చేసుకున్న వారు వారి కాళ్లపై వాళ్ళు నిలబడడమే కాకుండా వారి కుటుంబాలకు అండగా నిలబడగ లుగు తున్నారని, ఆయన తెలిపారు. త్వరలో రెండవ బ్యాచ్ లో కూడా 280 మందికి నైపుణ్య శిక్షణ తరగతులను అందించనున్నామని ఆయన చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన చిన్నారులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిథున్ రెడ్డి, పాలమూరురెడ్డి, సేవాసమితి అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, వేపూర్ చిన్నారెడ్డి, మద్ది అనంత రెడ్డి, బెక్కెరి రామిరెడ్డి, మల్లు నర్సింహ్మారెడ్డి, వెంకట రమణా రెడ్డి, రెడ్డి వివిధ జిల్లాల అధ్యక్షులు కార్య దర్శులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతున్న బీజేపీ

- 2 నుంచి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలి
- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

దేశ స్వతంత్ర పోరాటం వీరుల త్యాగాలు దేశ పౌరుల హక్కులు భిన్నత్వంలో ఏకత్వం కూడిన మన భారత రాజ్యాంగాన్ని 70 ఏళ్ల తర్వాత ఈ విలువలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ పార్టీ అధ్యక్షుడి బాధ్యతలు చేపట్టి 100 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 70 ఏళ్లు గడిచిపోతున్న ఈ సందర్భంలో బీజేపీ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేసేందుకు ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.. జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ అభియాన్ రాష్ట్రస్థాయి సన్నాహక సమావేశాన్ని ఇటీవలే నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాల సన్నాహక సమావేశాలు జరుగుతున్నాయని, ఈనెల 28లోపు మండలస్థాయిలో కూడా నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ ఏఐసీసీ అధ్యక్షుడిగా ఎన్నికై వందేళ్లు పూర్తయిందన్నారు.రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతుందన్నారు. అంబేద్కరును పార్లమెంట్లో కేంద్రహోంమంత్రి అమిత్‌షా అత్యంత హీనంగా అవమానపర్చారని గుర్తుచేశారు. అమిత్‌షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీతోపాటు దేశ ప్రజలందరూ డిమాండ్ చేశారన్నారు. వచ్చేనెల 2వ తేదీ నుంచి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం రెండు గ్రామాలు, సాయంత్రం రెండు గ్రామాలు పాదయాత్ర చేపట్టి మహాత్మాగాంధీ, అంబేడ్కర్ సిద్ధాంతాలు. రాజ్యాంగ విలువలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కౌత్వాల్, జైబాపు, జైబీమ్, జై సంవిదాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ సతీష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహార్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సంజీవ్ ముదిరాజ్, ఎన్పి.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
2
వనపర్తి
సోమవారం | మార్చి 24, 2025 | www.navatelangana.com

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరులోని సహారా ఫంక్షన్ హాల్లో ఆదివారం సరస్వతి విద్యా నికేతన్ 2006-07 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపు కొన్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రవీందర్, బాల రాజ్, ఎల్.రాజశేఖర్, వెంకటేష్, సూర్యకర్ణ, రాఘవేందర్ గౌడ్, శాంతన్న, సరస్వతి, సునీత, పూర్వ విద్యా ర్థులు ప్రవీణ్ కుమార్, రామస్వామి, భాను ప్రకాష్, ఎల్లయ్య, మల్లికార్జున్, శివకుమార్, రమేష్ రఘువర్ధన్, మేఘన, జ్యోతి, గౌతమి, సుమతి, నాగలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బీరం పరామర్శ



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని తూంకుంట గ్రామానికి చెందిన సింగిల్ విండో సొసైటీ చైర్మన్ రామన్ గౌడ్ సతీమణి రాధమ్మ శనివారం గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆదివారం గ్రామానికి చేరుకొని సురగౌని రాధమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి. కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. అనంతరం దహనసంస్కారంలో పాల్గొన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్



నవతెలంగాణ-వనపర్తి

యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ)జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డి కోపుల మహేష్ అన్నారు. ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని డీవైఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టౌన్ ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లు భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన విప్లవ వీరకిషోరాలని కొనియాడారు. నేటి యువత వారి స్ఫూర్తితో తమ హక్కుల కోసం గళం విప్పాలని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సమాజంలో ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని పిలుపునిచ్చారు. రక్తహీనతతో బాధపడుతూ అనేకమంది మృత్యువాత పడుతున్నారని అలాంటి వారి కోసం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తదానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు పవన్ కుమార్, రాజు, హుస్సేన్, ఆంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి, ఎస్సీ ఎస్టీ మానిటింగ్ మాజీ సభ్యులు గంధం నాగరాజు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, డీవైఎఫ్ఐ టౌన్ మాజీ కార్యదర్శి నందిమల్ల రాములు, శ్రీకాంత్, మహేష్, జస్వంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదానం



నవతెలంగాణ-మదనపురం

మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 34 మంది యువత రక్తదానం చేశారు. శిబిరం ఏర్పాటు సహాయ సహకారాలు అందజేసిన మండలం కేంద్రానికి చెందిన వడ్డే రాములుకు యువజన సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు రవీందర్ యాదవ్, జనరల్ సెక్రెటరీ అశోక్, కన్వీనర్ సుంకాల కురుమన్న, కోశాధికారి నరసింహ, గేమ్ సెక్రెటరీ కాకి మహేష్ ఆర్మీ, వాకిటి శివ,రాణి,నవీన్, రాఘవేంద్ర, మహేష్ యాదవ్,రాజు, రవికుమార్, బొగ్గు పెంటన్న,మహేష్, వంగూరు రాము,కాకి రాము, శేఖర్,సురేష్, తిరుపతయ్య, కృష్ణ, మొగిలన్న, విరంజ్, తిరుపతి, వనపర్తి ప్రభుత్వ బ్లడ్ సెంటర్ సిబ్బంది, కొన్నూర్ యువకులు అంబేద్కర్ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ శివారులో శనివారం రాత్రి కుక్కని తప్పించబోయి బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసు కుంది. ఎస్సై శేఖర్‌రెడ్డి వివరాల ప్రకారం చిన్న చింతకుంట మండలం కురుమూర్తి గ్రామానికి చెందిన నంబిరాజు (32) ,శ్రీకాంత్ ముత్తూట్ ఫైనాన్స్ లో పనిచేస్తున్నారన్నారు. శనివారం వారు ఉద్యోగంలో భాగంగా కర్నూలు వెళ్లి తిరిగి ద్విచక్రవాహనంపై సొంత గ్రామానికి వస్తుండగా మద నాపురం మండలం దుప్పల్లి గ్రామ సమీపంలో కుక్కను తప్పించబోయి అదుపు తప్పి ద్విచక్ర వాహనం చెట్టును ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో నంబి రాజు, శ్రీకాంత్‌కు తీవ్రగాయాలు కాగా చికిత్స కోసం వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి నంబిరాజు మృతి చెందినట్లు తెలిపారు. శ్రీకాంత్‌ను మెరుగైన చికిత్స కోసం మహబూబ్‌నగర్‌కు తరలించారన్నారు. మృతుడు నంబి రాజుకు భార్య, కూతురు ఉన్నారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రీతంకు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంకు వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ప్రీతం ఇంట్లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ కొంకి వెంకటేష్, టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, గోపాల్ పేట మండల టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, రేవల్లి మండల నాయకులు మిద్దె రాములు, స్వామి తదితరులు పాల్గొని ప్రీతం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బాధితుడికి ఆర్థిక సాయం



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రానికి చెందిన డ్రైవర్ వీరస్వామి అనారోగ్య కారణంగా వైద్యులు ఒక కాలు తొలగించ డంతో ఉపాధి కోల్పోయాడు. ఆదివారం గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏల్యూరు శ్రీనివాసులు బాధితుడికి రూ.20 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల సంస్థ చైర్మన్ మిత్రులు వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి. యువరాజు, బలరాం, డ్రైవర్ వీరస్వామి మిత్రులు విగ్నేష్, సువర్ణ, డి.కృష్ణ, చిన్నికృష్ణ, కురుమయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి విప్లవకారులు అవసరం

- ఆనాడే మతోన్మాదాన్ని గుర్తించిన భగత్ సింగ్
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు కాగడాలతో ఘన నివాళి



వనపర్తిలో భగత్ సింగ్ చిత్రపటం వద్ద కాగడాలతో నివాళి అరిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

దేశానికి స్వాతంత్ర్యంతో పాటు ఈ దేశానికి సోషలిజం అత్యవసరమని, అందుకోసం విప్లవకారులను తయారు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని ఆనాడే భగత్ సింగ్ చెప్పారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. ఆదివారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో కాగడాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అంబేద్కర్‌చౌక్ లో ప్రారంభమై పాత బస్టాండ్ ఇందిరా పార్క్, వివేకానంద విగ్రహం మీదుగా రాజీవ్ చౌక్ వరకు కొనసాగింది. అక్కడ భగత్ సింగ్, రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌లకు కాగడాలు, విప్లవ జోహార్లతో ఘనంగానివాళులర్పించారు. అనంతరం సీపీఎం పట్టణ కార్యదర్శి ఎం.పరమేశ్వర చారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్ మార్క్సిజమే అన్ని సమస్యలకు పరిష్కారమని నిర్ణయించుకొని 1926లో నవ జవాన్ భారత్ సభ స్థాపించారన్నారు. అనేక గ్రంథాలు అధ్యయనం చేసిన అనంతరంఆయన హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్‌గా మార్పు చేశారన్నారు. భగత్ సింగ్ మనకు సోషలిస్టు విప్లవం కావాలని, దానికి ముందు రాజకీయ విప్లవం రావాలన్నారు. రాజకీయ విప్లవం అంటే ప్రభుత్వం బ్రిటిష్ పాలకుల నుండి భారతీయుల చేతుల్లోకి మారడం మాత్రమే కాదు. విశాల ప్రజా మద్దతు విప్లవ పార్టీ చేతుల్లోకి అధికారం రావాలని కోరుకున్నారన్నారు. మతం దోపిడీదారుల చేతుల్లోని ఒక సాధనమని ఆయన ఆనాడే గ్రహించారన్నారు. నేడు ప్రశ్నిస్తే పౌర స్వేచ్ఛను ప్రజాస్వామ్యాన్ని నిర్బంధంలోకి నెట్టేస్తున్నారని, మతాన్ని రాజ్యంతో విడదీయలేనంతగా కలిపివేసి మత ప్రాతిపదిక రాజకీయ సమీకరణలకు పాల్పడుతున్నారన్నారు. దీన్ని ప్రశ్నిం చాల్సిన పౌర సమాజం మౌనంగా వీక్షిస్తున్నదన్నారు. దేశం కోసం పోరాడిన వారు దేశద్రోహులయ్యారని, బ్రిటిష్ వారితో చేతులు కలిపిన వారు దేశభక్తుల య్యారన్నారు. జాతీయ జెండాను వ్యతిరేకించిన వారు అపర దేశ భక్తులై ఎవరు దేశభక్తులో సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారన్నారు. మతం వ్యక్తిగతం మతోన్మాదం ఉండరాదని అందరికీ విద్యా ,ఉద్యోగం, ఆర్థిక అసమానతలు లేని రాజ్యం కావాలని కోరుకున్న భగత్ సింగ్ ఆశయ సాధన కోసం అంకితమవుదామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రాజు లక్ష్మి సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు డి.కురుమయ్య రమేష్ మదన్ జి.బాలస్వామి గంధం గట్టయ్య సిపిఎం నాయకులు మహేష్ వాళ్ళపేరు మద్దిలేటి, కరుణాకర్ , కరుణకుమార్, భీమయ్య, ప్రక్రియ, జి.భాస్కర్, బి.కురుమయ్య, డి శ్రీనివాసులు, డి.బాలరాజు, వెంకటేష్ ఉమా, లక్ష్మి రేణుక తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యంలో.. పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రాజ్‌గురు, భగత్‌సింగ్, సుఖ్దేవ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు మ హనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్, ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడిన విప్లవ యోధులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవు అనికొనియాడారు.ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

21వ వార్డులో టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్, గంధం నాగరాజు తదితరులు ఆయన చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక మంలో గంధం రవి, మహేష్, ఈరపోగు అంజి డి.గట్టయ్య, చిన్న మన్యం, గోకరయ్య, డబ్బ మషన్న, ఆంజనేయులు, కే. పెద్దమన్యం, డి.వెంకటయ్య, కృష్ణమ్మ మన్నెమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. యువజన, పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రప టానికి వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్,మాజీ కౌన్సిలర్ బి.వెంకటేశ్వర్లు, జిల్లా యూత్ కాంగ్రె స్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యా దయ్య, రఘుపతిరావు, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు బొంబాయి మన్యంకొండ, మాజీ కౌన్సిలర్లు చుక్క రాజు, కృష్ణ బాబు , డైరెక్టర్ సురేష్, ఎత్తం రవి,కిరణ్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో.. వనపర్తి జిల్లా కేంద్రంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖుదేవ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ మాజీ నేత, ప్రముఖ గాయని శ్యామల మాట్లాడుతూ దేశ స్వేచ్ఛ స్వతంత్రాల కోసం నునూగు మీసాల వయసులోనే చిరునవ్వుతో ఉరి తాళ్ళను ముద్దాడిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖు దేవ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.సురేష్, జిల్లా కార్యదర్శి ఎం.డి.కూతుబ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయ సాధన కోసం కృషి

నవతెలంగాణ -వీపనగండ్ల

భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకల ఆంజనేయులు అన్నారు. చిన్నంబావి మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధవతి నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ దొరల పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని ఎంచుకొని చిన్న వయసులోని ఉరి కొయ్యలను ముద్దాడిన వ్యక్తి భగత్‌సింగ్ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ తమ ప్రాణాలను అర్పించారని వారి ఆశయ సదన కోసం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకటేష్, పెద్దమారు గ్రామం మాజీ సర్పంచ్ హుస్సేన్‌య్య, నరసింహ, రంగయ్య, సుశీ ల, రమాబాయి, శ్రీనివాసులు, మౌలాలి, అల్లే అన్న, పుల్ల న్న తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌దిన్నెలో..

వీపనగండ్ల మండలం గోపాల్దిన్నె గ్రామంలో సీపీ ఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి పూలమాలవేసి ని వాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ ఆశయ సదన కోసం యువత కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శేఖర్ రెడ్డి, వెంకటయ్య, రాముడు, చంద్రయ్య, కురుమయ్య, రామ్‌రెడ్డి శ్రీకాంత్, బాలయ్య, గోపాల్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లి, తెల్లరాళ్లపల్లి తండాలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బాల్యనాయక్, లిటిల్ స్టార్ ప్రిన్సిపాల్ శేఖర్‌యాదవ్ తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు శివ కృష్ణయ్య, గిరిజన సంఘం నాయకులు బాబునాయక్, రవికుమార్, అనిత, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు: పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు, మాజీ ఎంపీటీసీ జి.బాలయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మండ్ల రాజు తదితరులు భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి వాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి ఎండి.పెద్దఖాజా, నాయకులు భాస్కర్, ఉషన్న, హమాలి సంఘం నాయకులు ఆంజనేయులు, నరసింహ, గంగాధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం: మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వెంకట్‌రాములు, పార్టీ నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘ నంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట యోధుడు భగత్ సింగ్, రాజు గురు,సుఖదేవ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వెంకటేష్, మనివర్ధన్, అజయ్, మాసన్న, పరుషరాములు, రాములు, కురుమన్న, బుచ్చన్న , అశోక్, రాజు, కే.రవి, లక్మయ్య తదితరులు పాల్గొన్నారు.



చిన్నంబావి మండల కేంద్రంలో నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు



పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లిలో అర్పిస్తున్న నాయకులు, విద్యార్థులు



వీపనగండ్ల మండలం గోపాల్‌దిన్నెలో నివాళి అర్పిస్తున్న నాయకులు



పెబ్బేరులో నివాళి అర్పిస్తున్న నాయకులు



మదనాపురం మండల కేంద్రంలో...



మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో...



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...



సూర్యుడు ఉన్నంత వరకు కమ్యూనిస్టు పార్టీ సజీవం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ- వనపర్తి

సూర్యుడు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉద్ఘాటించారు. ఆదివారం దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఐ శతజయంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కొందరు కమ్యూనిస్టు పార్టీల పని అయిపోయిందని అంటున్నారని, ప్రజా సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీకి అంతం లేదన్నారు. అధికారం కోసంరోజుకోపార్టీ మారే వారే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని,కమ్యూనిస్టు పార్టీలను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. దేశంలో, రాష్ట్రంలో అధికారం లేకపోయినా సిపిఐ వందేళ్లుగా సజీవంగా ఉందన్న విషయం వారు తెలుసుకోవాలన్నారు. దేశంలో జనతా పార్టీ, లోక్‌దళ్, స్వతంత్ర పార్టీ అధికారంలో కొంతకాలం ఉన్నాయని, అధికారం పోగానే కనుమరుగయ్యాయని విమర్శించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్లుహిందూ మతాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి రాజకీయం చేయటం నీచమన్నారు.రాముడు హిందూ మతం 500 ఏళ్ల కింద పుట్టిందని, బిజెపి వందేళ్ళ క్రితం పుట్టిందని, బిజెపి లేకముందు ప్రజలు రామున్ని దేవున్నిగా కొలిచారని, హిందూ మతాన్ని ఆచరించారని గుర్తు చేశారు. ప్రజలు గమనించాలన్నారు. కష్ట జీవుల కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతోందని, సంపన్న వర్గాల వారు ఉండే బిజెపి, కాంగ్రెస్ పార్టీ నేతలకు కమ్యూనిస్టు పార్టీలు అంటే కంటగింపు అన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ తదితర పార్టీలు కమ్యూనిస్టు పార్టీని వాడుకొని మోసం చేశారని విమర్శించారు. మోసపోవటం కమ్యూనిస్టు పార్టీల వంతైందన్నారు. పెద్ద దొంగ కంటే చిన్న దొంగ మేలు అన్నట్టు బిజెపి, బీఆర్ఎస్ లు అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కట్టామన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దోచుకుందని విమర్శించారు. ఇప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని కాంగ్రెస్పై విమర్శల దాడి చేయటం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్తో పొత్తులు శాశ్వతం కాదని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులు సొంతంగాపోటీ చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలను ఆదరించి అభిమానించేవారు కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ మాట్లాడుతూ.. బిజెపి మతతత్వ విధానాలను తిప్పి కొట్టాలన్నారు. దేశ సంపదను సంపన్నులకు దోచిపెడుతోందన్నారు. సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షత వహించారు. సభకు ముందు వనపర్తి శ్వేతా నగర్ సిపిఐ ఆఫీస్ నుంచి అంబేద్కర్ చౌక్ రాజీవ్ చౌక్ ఇందిరాపార్క్ వివేకానంద చౌక్ మీదుగా దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ వరకు ఎర్రజెండాలు ఎర్ర చీరలు కండువాలు ధరించి డప్పు వాయిద్యాలతో మహిళలు నృత్యం చేస్తూ, పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, అబ్రహం, మోష, రాబర్ట్, గోపాలకృష్ణ శ్రీహరి,ఎత్తం మహేష్, రవీందర్, కృష్ణవేణి, గీత, కుతుబ్, నరసింహ శెట్టి, లక్ష్మీనారాయణ, డంగు కుర్మయ్య, యూసఫ్, కాకం బాలస్వామి, నరేష్, వంశి, భూమిక, శిరీష, సహదేవుడు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం

- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వంలో రేషన్ కార్డులు అందజేస్తామని ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కోడేరు మండల పరిధిలోని బాడుగదిన్నె గ్రామంలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. అదేవిధంగా రైతులు కొందరు రుణమాఫీ ఇంకా పూర్తిగా కాలేదని తమ దృష్టికి తీసుకొస్తున్నారని, ప్రజా ప్రభుత్వంలో ఎవరికి అన్యాయం జరగదని రైతులు అధైర్య పడొద్దన్నారు.రుణమాఫీ కానీ ప్రతి రైతుకు కచ్చితంగా రుణమాఫీ తొందరలోనే అవుతుందని తెలిపారు. ప్రజలు సంక్షేమ పథకాలపై ఎవరు అధైర్య పడొద్దన్నారు. బాడుగదిన్నె గ్రామానికి సీసీ రోడ్లు కూడా మంజూరు అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్‌రావు, మహేశ్వర్ రెడ్డి, నక్క వేణుగోపాల్ యాదవ్, ఎంపీడీవో శ్రవణ్ కుమార్ బాలపీరు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

పెంట్లవెల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేయనున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ తెలిపారు.సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను ఉద్దేశించి ఈశ్వర్ మాట్లాడుతూ ఏడు రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించనందుకు సోమవారం తహల్దార్ కార్యాలయం ముట్టడి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాలకులు మారిన పేదవాడికి మాత్రం ఇంటి స్థలం రాక కిరాయి ఇండ్లలో దుర్భరమైన జీవితం గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేనెంబర్ 22, 27లలో 13 ఎకరాల 36 భూమిని గత 20ఏళ్ల క్రితం కొనుగోలు చేసింది. నేటికీ ఇళ్ల స్థలాలను పంపిణీ చేయకుండా కాలయాపన చేయడం దుర్మార్గమన్నారు. ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేవరకు పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు, తిమ్మస్వామి, ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి డి.ఆదిలక్ష్మి, బాలస్వామి, పెంటయ్య, గోవిందమ్మ, నిరంజన్, అనంతమ్మ పి.లక్ష్మి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిన్న మహంకాళికి మంత్రి నివాళి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏడో వార్డుకు చెందిన చిన్న మహంకాళి గత కొంత కాలంగా బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు చిన్న మహంకాళి భౌతికకాయనికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు అధైర్య పడొద్దని ధైర్యంగా ఉండాలని మనోధర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి లారీ బోల్తా



నవతెలంగాణ- చారకొండ

మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో కుమ్మరి గుట్ట ప్రాంతంలో ఆటోని ఓవర్టేక్ చేయబోయి ఐరన్ పైపుల లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఆదివారం ఉదయం 10గంటల ప్రాంతంలో లారీ అదుపుతప్పి బోల్తా పడ్డది. లారీ డ్రైవర్‌కి ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఆటోలో ఉన్న మనుషులకు చిన్నచిన్న గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన స్థలం దగ్గరికి ఎస్సై శంషుద్దీన్ చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోండి

- కాంగ్రెస్ జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్



నవతెలంగాణ-కల్వకుర్తి

తెలంగాణ యువత కోసం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, రూ.6వేల కోట్లతో ప్రారంభించిన ఈ రాజీవ్ యువ వికాసం పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన యువకులకు లక్ష నుంచి రూ.4లక్షల రుణం మంజూరు చేయనుంది ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చే నెల ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, మొత్తాన్ని బట్టి 60 నుంచి 80శాతం వరకు సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని, ఈ పథకం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారని, నాగర్‌కర్నూల్ జిల్లా యువత దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

సీపీఐలో చేరిక



మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్, సీపీఐ జిల్లా కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.బాల నరసింహ సమక్షంలో తాడూరు గ్రామానికి చెందిన గొర్ల సత్యం, కొత్తల్ల బుచ్చయ్య, గొర్ల రామచంద్రయ్య, గడ్డం రాములు, అలియాస్ జంపయ్యలు భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925లో పుట్టి 2025 నేటికీ 100సంవత్సరాలులోకి అడుగుపెట్టిన సందర్భంగా నిరంతరం సీపీఐ పేదల ప్రజల పక్షాన పోరాడుతుందని ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.బాల నరసింహ వారికి సీపీఐ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కే.కేశవులు గౌడ్, తాడూరు మండల సమితి సభ్యులు వెనుపోతుల పెద్ద కురుమయ్య, డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వేనెపల్లి రవీందర్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశ మూల శివకృష్ణ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.కృష్ణాజి, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు : ఎస్ఐ



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

ఎలాంటి అనుమతులు లేకుండా దుందుభి నది నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు. ఆదివారం తెల్లవారుజామున వంగూరు మండలం డిండి, చింతపల్లి నుంచి ఒక లారీ, రెండు ట్రాక్టర్లు ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండగా పట్టణ సమీపంలోని జేపీ నగర్ వద్ద పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనుమతులు తీసుకున్న తర్వాతనే ఇసుకను సరఫరా చేయాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఊరుకొండ : మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు జెల్ల జంగమ్మ(55) అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న తలసాని అనిల్ రెడ్డి తక్షణ సహాయం కింద మృతురాలి కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, కృష్ణారెడ్డి, మాడుగుల లక్ష్మయ్య, నర్సింహ, మల్లేష్, నాగరాజు, పలువురు గ్రామస్తులున్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- రాష్ట్ర నాయకులు గోపాస్ లక్ష్మణ్



నవతెలంగాణ-తెలకపల్లి

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి నెలకు రూ.26వేల కనీస వేతనం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాసు లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని యోగ భవనంలో మండల గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈనెల 25న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో జీపీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షులు సైదులు, కార్యదర్శులు లింగం, రామస్వామి, జీపీ కార్మికులు బాలరాజు, మైసమ్మ రామస్వామి, మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పాదిల రామయ్య



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

షహీద్ భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పాదిల రామయ్య డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో రవాణారంగ కార్మికులు భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరే షన్ జిల్లా అధ్యక్షులు కురుమూర్తి, బాలస్వామి, మహేష్, కృష్ణ, వెంకటస్వామి, మల్లేష్, వెంకటయ్య, నరేష్, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాలుగవ జిల్లా మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినికాంత్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఎండి.సయ్యద్, ఎం.తారా సింగ్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివకుమార్, జమాలుద్దీన్, జస్వంత్, ప్రవీణ్, కార్తీక్, ప్రణయ్, చరణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డీవైఎఫ్ఐ) అచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఆశ్రమ పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు, మండల అధ్యక్షులు రంజిత్, కార్యదర్శి మహేష్, రాజు, రవి, సాయి, సంజు, ప్రధానోపాధ్యాయులు లింగస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.









కల్వకుర్తి టౌన్ : పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో సర్దార్ షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె.వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు పులిజాల పరశురాములు, యూటీఎఫ్ మాజీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు రామార్జున్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.శ్రీనివాసులు సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు జిల్లెల్ల మాజీ సర్పంచ్ జంగయ్య, సివిల్ సప్లై గోదాం హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాలయ్య, సీఐటీయూ నాయకులు రాజు, నరేష్, మల్లేష్, కేవీపీఎస్ నాయకులు రాధాకృష్ణ, జగన్, ప్రజానాట్య మండలి కళాకారుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : మండల కేంద్రంలో సీఐటీయూ ప్రాంగణంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్, మండల నాయకులు ఎండి.లాల్ మొహమ్మద్, మహేందర్, ఆంజనేయులు,గ్రామ కార్యదర్శి బాబర్, నాయకులు మధు, నాగయ్య, మాసయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : భగత్ సింగ్ 94వ వర్ధంతిని మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాస్ లక్ష్మణ్, మండల అధ్యక్షులు సైదులు, కార్యదర్శి లింగయ్య, రామస్వామి, బాలరాజు, మైసమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చారకొండ : మండల కేంద్రంలో భగత్ సింగ్ వర్ధంతి ఏఐఎస్ఎఫ్, సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.





కార్యక్రమంలో సీపీఐ జిల్లా నేత డాక్టర్ శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలమల ప్రేమ్ కుమార్, సీపీఐ మండల కార్యదర్శి అశోక్ గౌడ్, వంగూరు మండల కార్యదర్శి జాజాల శ్రీను, హరినాథ్, శ్రీను, ఎం.నరసింహ, ఎండి.సత్తార్, లక్ష్మయ్య పల్చ వెంకటయ్య, గుండె ముత్యాలు, రేణింతల నరసింహ, దశరథం, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : మండలంలో గుంత కోడూర్, తాడూరు, అంతారం, ఐతోలు వివిధ గ్రామాలలో డీవైఎఫ్ఐ, డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు చెన్న శ్యామ్, డీహెచ్పిఎస్ నాయకులు కొమ్ము భరత్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, డీవైఎఫ్ఐ నాయకులు దాసరి శంకర్, వ్యవసా కార్మిక సంఘం నాయకులు ఎనుపోతుల కాశన్న, అంతటి పరశురాములు, శ్రీనివాసులు, బాలరాజ్, అర్జున్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : విప్లవ యువ కిశోరాలు షహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతిని కొల్లాపూర్ ఎస్సీ హాస్టల్‌లో బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు డి.శేఖర్, మండల నాయకులు జయరాం, వి.సాంబశివ, విద్యార్థులు సందీప్, వంశీ, చరణ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూషమోని ఆంజనేయులు, చింత ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.పరశురాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్‌రెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.బాలస్వామి, మండల కమిటీ సభ్యులు పులిజాల అశోక్, జిల్లా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, నాగరాజు, సీఐటీయూ సౌత్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి మీసాల శ్రావణ్ కుమార్ స్టైలాబ్, లింగయ్య, వెంకటేష్, లక్ష్మయ్య, వెంకటయ్య, సాయిలు, కృష్ణయ్య,





గెలవయ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : పెంట్లవెల్లి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.హనుమంత్, మండల నాయకులు డి.ఈశ్వర్, తిమ్మస్వామి, ఆది లక్ష్మి, లక్ష్మి, సీతమ్మ పెంటయ్య, రాజు, గోవిందమ్మ అబ్దుల్లా, రేణుక పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంతో పాటు కంసానిపల్లి గ్రామంలో ఆదివారం భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సభలను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు మాగాని ప్రశాంత్, సీపీఐ(ఎం) నాయకులు ఆలూరి రాములు, వెంకటయ్య, సురేష్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : షహిద్ భగత్ సింగ్ 94వ వర్ధంతిని కోడేరు మండలం జనుంపల్లి గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.శివశంకర్ వరప్రసాద్, డీవైఎఫ్ఐ నాయకులు కురుమూర్తి రామస్వామి అశోక్ విజయ్ నాగరాజు గంగయ్య జానీ నాగేంద్రమ్ ధర్మ పాల్గొన్నారు.









అపరిశుభ్రతకు నిలయం ఎంపీడీఓ కార్యాలయం

- కార్యాలయంలో కైని ప్యాకెట్, బీరు బాటిల్ల దర్శనం
- ఆఫీస్ వాటర్ ట్యాంక్‌లో పేరుకుపోయిన పాకర, చెత్త
- మూలకు పడేసి అవమానించిన అంబేద్కర్ ఫోటో
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-ఉప్పునుంతల

పల్లెలను పరిశుభ్రత వైపు నడిపించాల్సిన మండల ప్రజా పరిషత్ కార్యాలయమే అపరిశుభ్రత నిలయంగా మారిందని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికి అధికారుల పట్టింపు లేకపోవడం వల్లేనని గుసగుసలాడుతున్నారు.నవ తెలంగాణ పరిశీలించగా కార్యాలయం లోపల చెట్ల ప్రాంతంలో కైనీ ప్యాకెట్ కనిపించడం, అంతేకాకుండా కార్యాలయం పైన పరిశీలించగా ఖాళీ బీరు బాటిల్ దర్శనమిచ్చాయి. ఇప్పటికే కార్యాలయం సొంతింటిలా మారిందని పలువురు విమర్శించారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థలో ఉంచాలని ప్రజలు తెలిపారు.

అధికారులా..? బయటి వ్యక్తులా..?

కార్యాలయంపై మద్యం సీసా, అదేవిధంగా కార్యాలయం ఆవరణంలో జంబో గ్లాసుల తీరుపై ప్రజలు సార్వత్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంపై ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని పట్టించుకునేవారు కరువయ్యారని ప్రజలు మండిపడుతున్నారు.

అంబేద్కర్‌కు అవమానం..

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఎంపీడీవో కార్యాలయ అధికారులు నిర్లక్ష్యం వల్ల అవమానం ఏర్పడింది. కార్యాలయంలో వాడుకున్న అంబేద్కర్ ఫోటో మూలకు పడేశారు. దీంతో దళిత సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై మండిపడ్డారు.

కార్యాలయంపై సంపులో పేరుకుపోయిన చెత్త..

గ్రామాల్లో పరిశుభ్రతపై ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన మండల ప్రజా పరిషత్ కార్యాలయమే చిత్త చెదారంతో నాచు పేరుకపోయిన వాటర్ ట్యాంక్ దర్శనమివ్వటం అధికారుల పనితీరుకు నిదర్శనం. దీనిపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు చేపట్టి సస్పెండ్ చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పరిశుభ్రతపై అధికారులు దృష్టి పెట్టాలి..

ఎంపీడీవో కార్యాలయం గ్రామాల్లో పరిశుభ్రతకు ఆదర్శంగా ఉండాలి. కానీ నిషేధిత వ్యర్థాలతో కార్యకలాపాలు నిర్వహించకూడదు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా సంబంధిత శాఖ అధికారులు చొరవ చూపాలి.

-సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, చింతల నాగరాజు

అపరిశుభ్రంగా లోపించినట్లు నా దృష్టికి రాలేదు..

కార్యాలయం 5:30లోపు మూసివేస్తాం తర్వాత ఏమి జరుగుతుందో తెలువదు. ఇప్పటివరకు అపరిశుభ్రంగా లోపించినట్లు నా దృష్టికి రాలేదు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తే చర్యలు తీసుకుంటాం.

- మోహన్ లాల్, ఎంపీడీవో, ఉప్పునుంతల

కొలువుల జాతర

- యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సుంకిరెడ్డి
- 50 కంపెనీలు.. 5వేల పోస్టులు
- 25న ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా







మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి :

దేశవ్యాప్తంగా ఉత్పత్తి రంగంలో ఉన్నత సేవలు అందిస్తున్న 50 కంపెనీలకు అవసరమైన 5 వేల ఉద్యోగాల కోసం మంగళవారం కల్వకుర్తి పట్టణ కేంద్రంగా మెగా జాబ్‌మేళాను నిర్వహించనున్నారు. టాస్క్ సీఓఓ, ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహాయ సహకారాలతో నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం రానుంది. ఏడో తరగతి మొదలుకొని 12 వరకు డిప్లొమా, బీఫార్మా, ఎంఫార్మా, హోటల్ మేనేజ్‌మెంటు, డ్రైవర్స్, బీఈ, బీటెక్, ఎంటెక్, బీఏ, బీఎస్‌సీ, బీకామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంసీఎస్, పోస్టు గ్రాడ్యుయేట్ వంటి విద్యార్హతలు ఉన్న వారికి పై కంపెనీలలో మంచి అవకాశం లభిస్తోంది. ఈ ప్రాంతంలోని యువత ఈసదావకాన్ని ఉపయోగించుకొని ప్రయోజకులు కావాలని సుంకిరెడ్డి కోరుతున్నారు. ఈ నెల 25న కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ పంక్షన్‌హాల్, హైదరాబాద్ రోడ్డున జరిగే ఎంపికలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఉద్యోగం అనగానే సాధారణంగా మనకు ఎంప్లాయ్‌మెంటు, ప్రభుత్వ నోటిఫికేషనులు గుర్తుకువస్తాయి. యువత డిగ్రీ, పీజీ వంటి ఉన్నత చదువులు పూర్తి చేసుకొని ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తుంటారు. ఎంప్లాయ్‌మెంటు కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటారు. ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందుతూ.. లక్షల రూపాయలు ఖర్చు పెడుతుంటారు. 35ఏళ్ల వయసు దాక ఉద్యోగాల కోసం పోటీ పడి నిరాశ చెంది ఇక మాకు ఉద్యోగాలు రావని యువత కుటుంబానికి భారంగా మారుతుంటారు. అయితే కల్వకుర్తి నియోజకవర్గంలో మాత్రం కొత్త ట్రెండ్ మొదలయ్యింది. ఐక్యతా ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ, ఉద్యోగ కల్పన లక్ష్యంగా ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘ వేందర్‌రెడ్డి యువతకు భరోసా కల్పిస్తూ.. కుటుంబం లో ఆశలు చిగురించేలా చేస్తున్నారు. నేడు ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే మెగా జాబ్‌మేళాలో యువతీ, యువకులు పాల్గొనాలని కోరుతున్నారు. మెగా జాబ్‌మేళా ద్వారా ఉద్యోగ జాతరను తలపిం చేలా కల్వకుర్తిలో యువతకు ఉపాధి కల్పిస్తున్నారు. ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. గతంలో ఆమనగల్ పట్టణ కేంద్రంగా సమాజంలో సగ భాగం ఉన్న మహిళలకు జాబ్‌మేళా నిర్వహించారు. మహిళల నుంచి అనూహ్య స్పందన లభించింది. మహిళలు, పురుషుల కోసం మరో మెగా జాబ్‌మేళా నిర్వహించి వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు విశేష కృషి చేస్తున్నారు. ఇది వరకు జరిగిన జాబ్‌మేళాలో ఎంపిక అయిన వారు ఇప్పుడు ఏసీ బస్సుల్లో హైదరాబాద్ నగరంలో ఉద్యోగం చేసుకుంటూ.. కల్వకుర్తికి వస్తున్నారు. మొన్నటి వరకు కుటుంబం నెట్టుక రావడంలో ఇంటి పెద్దనే కృషి చేసేవాడు. మహిళలు సైతం ఉద్యోగంలో రాణిస్తూ.. అభివృద్ధిలో తోడ్పడటం వారిలో ఆనందాన్ని కల్గిస్తోంది. ప్యాడ్స్ పంపిణీ రాష్ట్రంలో గతంలో గురుకుల, హాస్టల్‌లో చదివే విద్యార్థినిల కోసం రుతుస్రవం నుంచి తట్టుకోవడానికి ప్యాడ్స్ పంపిణీ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం గత ఆరేడు ఏళ్లుగా ప్యాడ్స్ పంపిణీని నిలుపదల చేశా రు. మానవతా దృక్పధంతో కల్వకుర్తి పట్టణంలో ఐక్యతా ఫౌండేషన్, మానవ తా ఫౌండేషన్‌ల సహకా రంతో మహిళలా విద్యార్థినులకు ఉచితంగా పంపిణీ చేయడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

యువత నిర్వీర్యం కారాదనే ..



యువత నిర్వీర్యం కారాదనే ఉద్దేశ్యంతోనే జాబ్‌మేళా నిర్వహిస్తున్నాం. ముఖ్యంగా పీజీ, ఐటీ వంటి ఉన్నత చదువులు చదవిన యువత కొలువులు లేక రోడ్డున పడి కుటుంబానికి భారంగా మారారు. యువతకు భరోసా ఇస్తూ పేరుమోసిన కంపెనీలో ఉద్యోగం ఇస్తే ఆ కుటుంబం సంతోషానికి అవధులు ఉండదు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం సైతం యువతకు భరోసా ఇచ్చే దశలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాజీవ్ యువ వికాసం అవకాశాలను ఉపయోగించుకుంటూనే మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.


- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, టాస్క్ సీఓఓ, ఐక్యతా ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

కేఎల్ఐ కాలువలో గుర్తు తెలియని శవం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

మండలంలోని కారుకొండ గ్రామ సమీపంలోని కేఎల్ఐ కాలువలో గుర్తు తెలియని 25ఏళ్ల యువకుడి శవం లభించినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం సాయంత్రం అటుగా వెళ్తున్న రైతులు కేఎల్ఐ కాలువలోని నీటిపై తేలిన యువకుడి శవాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని కాలువలో నుంచి బయటకు తీసి శవ పంచనామా చేసి నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రిలోని మార్చురికి తరలించారు. మృతుడిని ఎవ్వరైనా గుర్తిస్తే బిజినేపల్లి పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మా భూమి రథయాత్రను విజయవంతం చేయండి : డీఎస్పీ



నవతెలంగాణ-చారకొండ

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ చేపట్టబోయే లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రను విజయవంతం చేయాలని డీఎస్పీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మహరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ పీడిత ప్రజానీకానికి, కావలసింది రాజ్యాధికారం. ఆ రాజ్యాధికారం ఈ ప్రజలకు దక్కడం కోసం, ఈ ప్రజలను చైతన్యపరచి, అగ్రకుల కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలలో నుంచి మా బహుజన బిడ్డలకు విముక్తి పరిచి, తమ సొంత కాళ్లపై రాజ్యాన్ని సాధించుకోవడానికి, లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్రను ఏప్రిల్ 14న ఆదిలాబాద్ నుంచి ప్రారంభించబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మల్లేష్ మహరాజ్, మండల నాయకులు మొగులయ్య, మహేష్ పెద్దలు వెంకటయ్య శంకర్, గణేష్ ముదిగొండ వెంకటయ్య, శివ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవ వేడుకలు

నవతెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి కుందారం తండా, కెస్లి తండా తదితర గ్రామాలలో ఆదివారం వన మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఊరేగింపుగా గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించి తమ తమ వ్యవసాయ పొలాలలో వన మహోత్సవ వేడుకలకు తరలి వెళ్లారు. వ్యవసాయ పొలాలలో వంటా వార్పు చేసి సహపంక్తి భోజనాలు చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం విఠలాపూర్ గ్రామంలో 2007 - 08 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో చిన్న తనంలో తరగతి గదులలో, పాఠశాలలో తమ చిలిపి చేష్టలను గుర్తు చేసుకొని ఒకరికొకరు పలకరించుకొని నాటి గుర్తులను పంచుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు ఆజా బచ్ పన్ అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ వారి జీవిత విశేషాలను పంచుకున్నారు. నాడు గురువులతో ఉన్న అనుబంధం పంచుకున్నారు. 17 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉందని, ఒకరికొకరు కౌగిలించుకొని సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తాము చేస్తున్న విధుల గురించి ఒకరికొకరూ తెలుపుకొని ఆనందం వ్యక్తం చేశారు. దాదాపుగా 17 సంవత్సరాల తర్వాత ఒకే దగ్గర కలుసుకుని గత మధుర స్మృతులను గుర్తు చేసుకోవడం ఆనందదాయకమని అన్నారు. రేపటి భవిష్యత్తు నిర్మించేది నిర్ణయించేది విద్యార్థులేనని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగమే పరమావధి కాదని వివిధ రంగాల్లో స్థిరపడి, నలుగురికి ఉపాధి కల్పించాలని ఆ దిశగా కూడా ఎదగాలని సూచించారు. ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో స్థిరపడిన వారున్నారని, అంతేకాకుండా వ్యవసాయ రంగంలో కూడా కొనసాగడం గొప్పగానే ఉంద న్నారు. అనంతరం తమకు విద్యా, బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో ప్రేమనాథ్, కృష్ణయ్య, గోవిందు, మధు, నరేందర్, అటేండర్ చెన్నప్ప, పూర్వ విద్యార్థులు భరత్ కుమార్, రాజు, సంధ్య అశ్విని, సంగీత, రాధిక, మల్లేశ్వరి, అనురాధ, రాంచ ందర్, మోహన్ రెడ్డి, నరసింహ చారి, అంజి, జగదీశ్, భీంషన్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

మహబూబ్‌నగర్ డెస్క్ : సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ 2024-25 పథకం కింద మహిళా రైతులకు వివిధ రకాల వ్యవసాయ పరికరాలు పంపిణీ చేయబడునని ఊట్కూర్ వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు స్కీం కింద. మండలం కు 5 రోటవటర్స్ 12 తైవాన్ స్ప్రయర్స్ , 13 మనుల్ స్ప్రయర్స్ 1సీడ్ డ్రిల్, 1ట్రాక్టర్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మిగితా వివరాలకు మీ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిని, మండల వ్యవ సాయ కార్యాల యంలో మండల రైతులు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

- ఏఎస్ఐ ఆంజనేయులు



నవతెలంగాణ - నారాయణపేట

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని, వాహనాలకు సంబంధించిన సరియైన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలని ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో ఆదివారం ఏఎస్ఐ అంజనేయులు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. సరియైన పత్రాలు లేని వారికి జరిమానా విధిస్తూ, వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లా డుతూ వాహన దారులు ముఖ్యంగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తప్పకుండా కలిగి ఉండాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడంతో చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించ రాదని ఎవరైన కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదన్నారు.టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించ రాదన్నారు. సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తూ వాహనాలు నడపరాదని, ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించుకోరాదని సూచించారు. ఆటోలలో సీట్ పర్మిట్ ఉన్నంత వరకే ప్యాసింజర్ ఎక్కించు కోవాలని, మితిమీరిన వేగంతో వాహనాలను నడపరాదని సూచించారు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఎఎస్ఐ కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

భర్తను హతమార్చిన భార్యకు రిమాండ్

- మరికల్ సీఐ రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ - మరికల్

నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలోని లంకాల గ్రామానికి చెందిన పాలెం అంజన్న మృతికి కారణమైన నిందితురాలు, భార్య పాలెం రంగమ్మ ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి ఆదివారం మరికల్ సర్కిల్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ నర్వ మండలం లంకాల గ్రామనికి చెందిన పాలెం అంజన్న తండ్రి సవరన్న, వయస్సు 41 సంవత్సరాలు, వృత్తి చిట్టెం నర్సిరెడ్డి డిగ్రీ కళాశాలలో అటెండర్. 20.03.2025న రాత్రి ఏడు గంటల తర్వాత నేరస్తురాలైన భార్య పాలెం రంగమ్మ భర్త పాలెం అంజన్నతో పొలం విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అంజన్న పేరు మీదున్న 5 ఎకరాల భూమిని తన పేరు మీద చేయకుండా పాలివారికి చేయడంపై భూమి రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వచ్చిన డబ్బులు తనకు ఇవ్వలేదనీ కోపంతో భర్త తాగిన మైకంలో ఉన్న సమయంలో భర్త ఎదలపై కూర్చొని పొడవాటి తగ్గి తాడుతో భర్త మెడకు గట్టిగా భిగించి ఊపిరాడకుండా చేసి చంపినట్లు తెలిపారు. అట్టి మృతికి కారణమైన నిందితురాలిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్వఎస్ఐ కుర్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు స్థల పరిశీలన



నవతెలంగాణ - మక్తల్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం మక్తల్ మండలంలో స్థల పరిశీలన చేపట్టామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం మక్తల్ బీమా పంప్ హౌస్ స్టేజ్ వద్ద స్థలాన్ని మక్తల్ మండలం గొల్లపల్లి శివారులోని ప్రభుత్వ భూమిని సైతం పరిశీలించామని తెలిపారు. త్వర లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థలాన్ని ఎంపిక చేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకు స్థాపన చేయిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట తహసీల్దార్ సతీష్ కుమార్, ఇరిగేషన్ ఏఈ నాగ శివ, కాంగ్రెస్ నాయ కులు కొల్ల వెంకటేష్, లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, కావాలి ఆంజనేయులు, రవికుమ తాయప్ప, గుంతల రవి ఉన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం : సీపీఐ(ఎం)


నారాయణపేటలో..

నవతెలంగాణ - నారాయణపేట

ప్రజా పోరాటాల ద్వారానే పీడిత ప్రజలకు దోపిడీ పీడనల నుంచి విముక్తి జరుగుతుందన్న భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని, భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పురవీధుల గుండా సీపీఐ(ఎం), డీవై ఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం మునిసిపల్ పార్క్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా షాహిద్ భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా అమరులైన ముగ్గురు యువ కిశోరాల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్నప్పటి నుంచి లౌకిక భావాలతో విస్తృతమైన ప్రజా పోరాటాల ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కులం, మతం ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరినీ సంఘటితం చేసి పోరాడారని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్ర వక్రీకరణలు, విభజన, విద్వేష రాజకీయాలతో బ్రిటిష్ వారిని మించి నియంతృత్వంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ప్రస్తుతం భగత్ సింగ్ ఆశయాలకు భిన్నంగా పాలన నడిపించడమే కాకుండా మళ్లీ భగత్ సింగ్ వారసులం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా ప్రజలందరిని ఐక్య విస్తృత ప్రజా ఉద్యమాల ద్వారా స్వాతంత్రోద్యమ కాంక్షను పెంచారని అన్నారు. ప్రజా పోరాటాలు వ్యక్తితో ప్రారంభమై ఒక వ్యక్తితో ముగిసేవి కాదని సమాజంలో దోపిడీ, పీడన ఉన్నంతవరకు పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్న భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న శ్రమ దోపిడీ, పీడనలకు, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు .సామ్రాజ్యవాద యుద్ధాల దోపిడీ పీడన నుండి మానవజాతి సామాజిక వ్యవస్థను నెలకొల్పడమే అంతిమ లక్ష్యంగా జీవితాంతం పోరాడిన భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజల పక్షాన చివరిదాకా నిలిచి సీపీఐ(ఎం) పోరాడుతుందని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్ రామ్, అంజిలయ్య గౌడ్, పుంజనూరు ఆంజనేయులు, దామరగిద్ద మండల పరిషత్ మాజీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అలీ అధ్యక్షులు బాలు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ ప్రసంగించారు. ఈ కార్యక్రమములో నాయకులు జోషి, అశోక్, దస్తప్ప, నర్సింహ, రాములు పాల్గొన్నారు.

కోటకొండలో బైక్ ర్యాలీ ..

నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామంలో షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ కార్యదర్శి భీమేష్ (పీవైఎల్) గ్రామఅధ్యక్షుడు బోయ రవి, పీడీఎస్‌యూ గ్రామ అధ్యక్షుడు ఎం.లక్ష్మణ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహి ంచారు. బైక్ ర్యాలీని మాజీ సర్పంచ్ విజయలక్ష్మి ప్రారంభించారు. గ్రామ పురవీధుల గుండా సైకిల్ మోటార్ ర్యాలీ నిర్వహించి షాహి భగత్ సింగ్ అమర్ రహే, భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం,సామ్రాజ్యవాదం మతో న్మాదం నశించాలి. ప్రజాస్వామ్యం ప్రజా పోరాటాలు వర్ధిల్లాలి అని నినదిస్తూ భగత్ సింగ్ విగ్రహానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు బీ.యాదగిరి, జయలక్ష్మి, డివిజన్ నాయకులు హాజీ మలంగ్, యూటీసీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అప్పిరెడ్డిపల్లిలో...

షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవుల 94వ వర్ధంతి సందర్భంగా పేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి జిల్లా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ గ్రామ కార్యదర్శి వై.సాయిలు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తాలుగ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ప్రశాంత్, బాలకృష్ణ పాల్గొని ప్రసంగించారు. భగత్ సింగ్ ఆశయ సాధనకు అందరం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు గణేష్, అశోక్, వి.రాములు, కథలప్ప, దశరథ్, పీఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి, భాగ్య లక్ష్మి, గజలమ్మ, అరుణ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

యువజన విద్యార్థి సంఘాల ర్యాలీ..


ఊట్కూర్‌లో..

భారతదేశ విద్యార్థి,యువతకు మార్గదర్శి భగత్ సింగ్ అని పీవైఎల్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కె.కాశీనాథ్ అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా పీడీఎస్‌యూ, పీవైఎల్ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి మున్సిపల్ పార్కు, సివిల్ లేన్, పాత బస్టాండ్ మీదగా సత్యనారాయణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కామ్రేడ్ భగత్ సింగ్, రాజు గురు, సుఖ దేవ్ ల చిత్రపటాలకు పూలమాలలు లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ అధ్యక్షత వహించగా వహించగా పీవైఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కె.కాశీనాథ్ ముఖ్య వక్త హాజరై మాట్లాడుతూ అతి చిన్న వయసులో (23) భారత స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగ శీలి భగత్ సింగ్ అని అన్నారు. భగత్ సింగ్ ఈ దేశ యువతకు ఆదర్శం అన్నారు.పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్. సాయికుమార్ మాట్లాడుతూ నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బీజేపీ పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజ గురు, సుఖ దేవుల స్ఫూర్తితో ప్రశ్నించే తత్వాన్ని పెంపొదించుకొని వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పివైఎల్ జిల్లా కార్యదర్శి కె.ప్రతాప్ మాట్లాడుతూ దేశం కోసం అతి చిన్న వయసులోనే 23 ఏళ్ల వయసులోనే భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి బ్రిటిష్ సామ్రాజ్యానికి వణుకు పుట్టించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్ అన్నారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ మహబూబ్ నగర్ అధ్యక్షుడు మారుతి , జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ , పివైఎల్ డివిజన్ అధ్యక్షుడు రాము ,జిల్లా నాయకులు సాగర్ ,ప్రేమ రాజ్ , కృష్ణ , నితిన్ ,భారత్ ,విశాల్ , విష్ణు , గణేష్ ,మనుష ,నందిని ,అర్చన , హారతి , పుష్పలత , పూజ ,తేజస్విని , నందిని ,సుప్రియ ,కావేరి , సుజాత ,మీనాక్షి తోపాటు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - దామరగిద్ద

ప్రజా పోరాటాలతోనే పీడిత ప్రజలకు దోపిడీ పీడనల నుంచి విముక్తి అని, భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ ,మండల కార్యదర్శిఅంజిలయ్య గౌడ్ పిలుపు ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్నప్పటి నుంచి లౌకిక భావాలతో విస్తృతమైన ప్రజా పోరాటాల ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కులం, మతం ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరినీ సంఘటితం చేసి పోరాడారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్ర వక్రీకరణలు విభజన విద్వేష రాజకీయాలతో బ్రిటిష్ వారిని మించి నియంతృత్వంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. భగత్ సింగ్ ఆశయాలకు భిన్నంగా పాలన కొనసాగించడమే కాకుండా భగత్ సింగ్ వారసులం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సమా జంలో దోపిడీ, పీడన ఉన్నంతవరకు పోరాటం కొనసా గుతూనే ఉంటుందన్నారు. దోపిడీ, పీడనల నుంచి మానవ జాతి సామాజిక వ్యవస్థను నెలకొల్పడమే అంతిమ లక్ష్యంగా పోరాడిన భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజల పక్షాన చివరిదాకా నిలిచి సీపీఐ(ఎం) పోరాడుతుందని మండల కార్యదర్శి అంజిలయ్యగౌడ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు ఉడమల గిద్ద, గడి ముంకన్ పల్లి, ముస్తాపేట, అన్నసాగర్ తదితర గ్రామాల్లో వర్ధంతి సభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్ గౌడ్, ప్రజా కళాకారులూ హన్మంతు, సీపీఐ నాయకులు జోషి, మాజీ సర్పంచి లాలప్ప, రాములు, అరుణ్, హన్మంతు, బాల్ రాజ్ నర్సిహ్మ, షేర్ ఖాన్, సీపీఐ(ఎం) ఉడ్మలగిద్ద గ్రామ కార్యదర్శి ప్రకాష్ , మాస్ లైన్ మండల కార్యదర్శి పీ. తాయప్ప, డీవైఎఫ్ఐ నాయకులు హన్మంతు, భీంషప్ప,మదర్ సాబ్,వెంకటేష్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్, రవీందర్, మోనేష్, నరేష్, సీపీఐ(ఎం) నాయకులు చిన్న గోపాల్, దామోదర్‌గౌడ్, నరసింహ మేస్త్రి ,నారాయణ, ఉషప్ప, గోపాల్, వెంకటప్ప,లాలు, ఎర్ర నర్సప్ప,ఎన్. రాములు, దౌల్‌సాబ్, మాల చంద్రప్ప, బన్నప్ప పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవుల 94వ వర్ధంతి సందర్భంగా మక్తల్ పట్టణ కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి అజయ్ అధ్యక్షాత వహించగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ. భాస్కర్, సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఎస్. కిరణ్‌లు ముఖ్య వక్తలుగా పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ బానిస సంకెళ్ల తెంచి భారత దేశ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, సమానత్వం కాంక్షించిన ఉరికంబాన్ని ముద్దాడి ప్రాణాలనే తృణాప్రాయంగా అర్పించారని అన్నారు. నేడు దేశాని పాలిస్తున్న పాలకులు చదువుకున్న వాళ్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగులుగా నిలబెట్టి మతాల, కులాల పేరుతో గొడవలు రాజేసి నిందితులుగా తయారు చేస్తున్నారన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువత, విద్యార్థి, ప్రజలు ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి సంధ్య జిల్లా నాయకులు అజయ్ గోపి, నాయకులు జ్యోతి వెంకటేష్, స్వాతి, పౌర్ణమి, నాని రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ - క్రిష్ణా

షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు డీ ఆనంద్ అన్నారు. షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవుల వర్ధంతి సందర్భంగా కృష్ణ మండలంలోని ఖాన్ దొడ్డిలో పీవైఎల్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు డీ.ఆనంద్ మాట్లాడుతూ బ్రిటిష్ బానిస సంకెళ్ల తెంచి భారత దేశ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, సమానత్వం కాంక్షించిన భగత్‌సింగ్ ఉరికంబానీ ముద్దాడి ప్రాణాలనే తృణాప్రాయంగా అర్పించారని అన్నారు. యువకులకు భగత్ సింగ్ స్ఫూర్తి నింపి సరైనా మార్గం లో నడిపించాలని అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ, యువత అమెరికా వెలితే ట్రంప్ సంకెళ్లతో పశువులతో మాదిరిగా దేశంలో వదిలి వెలితే పధాన మంత్రి దేశభక్తి ఏమైందో ఆలోచించాలని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చారని, మరి ఇప్పటికి ఎక్కడ కూడా ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేసి దేశంలో నిరుద్యోగుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. దేశభక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన బాధ్యత యువత, విద్యార్థి, ప్రజలపై ఉందన్నారు.కార్యక్రమంలో శివశంకర్, మంజునాథ్, కుమ్మరి మల్లికార్జున్, జీ. మహాదేవ్, తాయప్ప, తిప్పయ్య ఎస్ శివకుమార్, వై తిమ్మప్ప, డీ. సురేష్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ :

దేశ ప్రజలు సంపూర్ణ స్వతంత్రం కోసం పోరాడాలని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి సలీం, పీ వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు అన్నారు. ఆదివారం ఊట్కూర్ మండలంలోని బిజ్వార్ గ్రామంలో పీ వై ఎల్, పీడీఎస్‌యూ, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో వీధుల గుండా విద్యార్థులు , యువకులు ప్రదర్శన నిర్వహించి షహీద్ భగత్ సింగ్ విగ్రహానికి పార్టీ రాష్ట్ర నాయకులు ఏం కృష్ణ, పీ వై ఎల్ నాయకులు సిద్దు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి సలీమ్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు, బాలకిషన్ గౌడు, పీడీఎస్‌యూ నాయకుడు అనిల్, దొరల లక్ష్మణ్ తిరుపతి, మాట్లాడారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ వై ఎల్ , పీడీఎస్‌యూ నాయకులు టీ ఎల్లప్ప తిమ్మప్ప, గోవర్ధన్ రెడ్డి, తిరుమలేష్, సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ నాయకులు , మాజీ ఉపసర్పంచ్ పొర్ల నరసింహ, రైతు సంఘం నాయకులు బీ. నర్సింహా, గుయ్యాలి రవి, పిరికి రాము పాల్గొన్నారు


దామరగిద్దలో..


క్రిష్ణాలో..


నారాయణపేటలో..



మక్తల్‌లో..


నారాయణపేటలో..


నారాయణపేటలో..

భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు

అలంపూర్ : స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ ఆశయా లను నేటితరం యువత కొనసాగించాలని తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అలంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట భగత్ సింగ్, సుకుదేవ్, రాజ్ గురుల వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భగత్ సింగ్, సుకుదేవ్, రాజ్ గురు లో బ్రిటిష్ కాలం నాటి వలస పాలన అంతం కావాలని, దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాలని ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను అర్పించారని అన్నారు. హింస ద్వారానే బ్రిటిష్ సామ్రాజవాదులను తరిమికొట్టడం స్వాతంత్రం సాధించడం సాధ్యం అవుతుందని నమ్మిన పోరాటయోద్ధులని అన్నారు. ఉధృతమవుతున్న పోరాటాలను అణచివేసేందుకు ప్రజా భద్రత చట్టం పేరిట నిరంకుశ శాసనం తేవాలని బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించిందని ఆ సందర్భంగా జరుగు తున్న జాతీయ శాసనసభ లో బాంబులు వేసిన ఘటన భగత్ సింగ్ పోరాటాన్ని తారాస్థాయిలో నిలబెట్టిందని అ న్నారు. స్వాతంత్ర్య ఆకాంక్ష తమ నిరసనను దేశ ప్రజల దృష్టి కి తేవాలని తప్పా ఎవరిని చంపాలని ఈ దాడీ చేయలేదన్నారు. భగత్ సింగ్ జైలులో ఉన్న ఖైదీల సమ స్యలు పరిష్కారం చేయాలని పోరాటం చేశారని, జైలును అధ్యయన కేంద్రంగా మలుచుకుని ఎన్నో విలువైన పుస్తకా లను చదివి అధ్యయనం చేశారని, ఎన్నో వ్యాసాలు రాశారని, నేనెందుకు నాస్తికుడను అయ్యాను, వీలునామా వంటి అనేక పుస్తకాలు రచించారని అన్నారు. ఆయన రచనలో విప్లవం పట్ల ప్రజలను చైతన్య పరచడం పై శ్రద్ధ చూపేవారని నేను టెర్రరిస్టును కానని ఆయన గట్టిగా చెప్పేవాడని అన్నారు. భగత్ సింగ్ కళ్ల ముందు ఉరి కొయ్య వేలాడుతున్న చలించని క్షమాభిక్ష కోరని యోధుడని ,1931 మార్చి 23న భగత్ సింగ్, సుకుదేవ్, రాజ్ గురులను ఉరితీశారని అన్నారు. ఆనాటి పోరాట వీరుల పోరాట స్ఫూర్తిని నేటితరం యువత ముందుకు కొనసాగించాలని పిలుపునిచ్చారు.



ఆడపడుచులకు అండగా.. సీఎం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం గద్వాల నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గద్వాలటౌన్ సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీమూరక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గద్వాల నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలోని వివిధ గ్రామంలోని, టౌన్ సంబంధించిన 900 మందికి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీమూరక్ చెక్కులను లబ్ధిదారులకు చెక్కులను అందించినట్లు తెలిపారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి గద్వాల అభివృద్ధి సాధ్యమైందని, ఇలాగే అభివృద్ధి కొనసాగాలని గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో రాష్ట్రంలో నెంబర్‌వన్ స్థానంలో నిలిపే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కొందరు కళ్యాణలక్ష్మి చెక్కులు రావు అని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారన్నారు. అలాంటివి ఏమీ లేవని, ప్రతి ఒక్కరూ కళ్యాణలక్ష్మి చెక్కుల కోసం నమోదు చేసుకోవాన్నారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి ,షాదీమూరక్ చెక్కులను అందిస్తామని అన్నారు. మహిళలు ఈ కళ్యాణ లక్ష్మి డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రిమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం




నవతెలంగాణ - గట్టు

మండలంలోని గొర్లఖాన్‌దొడ్డి గ్రామంలో తిక్కతాత జాతర సందర్భంగా ఆదివారం నిర్వహించిన ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి , రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా క్రీడా పోటీల నిర్వహణ వల్ల గ్రామాల మధ్య సరి సంబంధాలు మెరుగుపడుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడల్లో క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రదర్శనలు తీయాలని, భవిష్యత్‌లో అత్యున్నత స్థాయికి ఎదిగి గద్వాల ప్రాంతానికి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. విద్యతో పాటు క్రీడ నైపుణ్యతను పెంపొందించుకొని క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని, ఓడిపోయినా జట్లు నిరు త్సాహం పడకూడదని, గెలిచిన జట్లు గర్వపడరాదన్నారు. స్నేహ పూర్వకంగా క్రీడలను ఆడి, ఓటమి విజయానికి నాందిగా భావించాలని పేర్కొ న్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అంతకుముందు బాసుహను మంతు నాయుడుకు బీఆర్ఎస్ నాయకులు క్రీడాకారులు, యువత ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అంగడి బస్వ రాజు, మాజీ ఎంపీటీసీ బోజ్జయ్యనాయుడు, మాజీ ఎంపీటీసీ వెంకటన్న గౌడ్ , ఎస్.రాము నాయుడు, మాజీ సర్పంచ్ కుర్వ తిమ్మ ప్ప, శ్రీ రాములు, తిమ్మప్ప గౌడ్, ముని మౌర్య, రాయపురం వీరేష్, గూడూసే నర్సింహులు, రాయపురం నర్సింహులు, తిమ్మప్ప గౌడ్, ఖాజాన్నవీరేష్ గౌడ్, చిన్న తిమ్మప్ప, వెంకటన్న, మధు, నర్సింహులు, ఊరుకుంద, మురళి గౌడ్, భీమన్నా, బోయ రాముడు, వెంకట్రాములు, కొండన్న గౌడ్,బొంబాయి బాబు, తిరుపతి, గోవిందు, కృష్ణ, జయచందర్ రెడ్డి, మేక మారుతీ, గంగాధర్, కామేష్, మాజీ వార్డు మెంబర్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, గ్రామ శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి


- టీఎస్ యూటీఎఫ్



జోగులాంబ గద్వాల :

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్క రించాలని టీఎస్ యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కమిటీ సమా వేశం జిల్లా అధ్యక్షుడు డీ. రమేష్ అధ్యక్షతన ప్రభుత్వ బాలికలఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి ఎస్. రవిప్రసాద్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉద్యోగ, ఉపాధ్యా యులు డీ.ఏలు, పీఆర్సీ అడగ వద్దు అవడం సమంజసం కాదని అన్నారు. ప్రభుత్వం వెంటనే పీఆర్సీ నివేదిక తెప్పించుకొని అమలు చేయాలని, ప్రభుత్వం మూడు సంవత్సరాలు పీఆర్సీ ఆలస్యం చేయడం ఉద్యోగా, ఉపాధ్యా యులు చాలానష్టపోయారని అన్నారు. పెండింగ్ బిల్లులు ఆర్థిక సంవత్సరంతో చివరాని ఉన్నందున వెంటనే చెల్లించాలని డిమా ండ్ చేశారు. పదవీ విరమణ పొందిన ఉత్యగుల బెనిఫిట్స్ చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో అమలు చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో ప్రాథమిక పాఠశాలలు మూతపడే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కుమార్ నాయుడు, కోశాధికారి వెంకటరమణ, జిల్లా కార్యదర్శు బీసన్న, బిలక్, అంజనేయులు, చంద్రకాంత్ వదన్, లక్ష్మణ్, చక్రధర్, చంద్రశేఖర్ గౌడ్, రాముడు చిరంజీవినాయుడు, నరేష్, యాదయ్య సయ్యద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - ధన్వాడ

వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి నారా యణపేట జిల్లా కేంద్రంలో చిన్న పిల్లల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ లో ఆదివారం తెలంగాణ ఆది వాసి ఎరుకల సంఘం ఆధ్వ ర్యంలో జిల్లా అధ్యక్షులు పాతపల్లి నరసి ంహ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్య దర్శి గోపాల్ మాట్లాడుతూ సంఘం తరపున ఇలాంటి సామాజిక సేవా కార్యక్ర మాలను నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులోనూ జిల్లా కేంద్రంలో ఏకలవ్య భవనం , ఏకలవ్య విగ్రహం ఏర్పాటుకు అందరం ఐక్యంగా కృషి చేద్దామన్నారు. చలివేంద్ర ఏర్పాటుకు కృషిచేసిన జిల్లా నాయకులు రామ కృష్ణ, రవికుమార్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ప్రారంభానికి ముఖ్య అతిథులుగా ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు వై పాతపల్లి నరసింహ గౌరవ అధ్యక్షులు రాములు , జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ జిల్లా నాయ కులు రామకృష్ణ,అశోక్ కుమార్,రవి,నారాయణ,రమేష్, బసప్ప, కురుమప్ప, నవీన్, కాశప్ప, కుమార్, మండల నాయకులు పాల్గొన్నారు.

'డిప్లమో కోర్స్‌ను పూర్తిచేయాలి'

నవతెలంగాణ- అలంపూర్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు ఐదు నెలల డిప్లమో ఇన్ కో ఆపరేటివ్ మేనేజ్మెంట్ కంప్యూటర్ అప్లికేషన్ కోర్సును పూర్తి చేయాలని అలంపూర్ పీఏసీఎస్ సీఈఓ కేశవరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ హెచ్ఆర్ పాలసీ ప్రకారం..గస్ ఫౌండ్రి హైదరాబాద్ లోని తెలంగాణ సహకార యూనియన్ కార్యాలయం లో తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం నోటిఫికేషన్ విడుదల కావడం జరిగిందని మే 9 వరకు దరఖాస్తు చేసుకోవాలని, జూన్ 9వ తారీకు నుంచి క్లాసులకు హాజరు కావాలని తెలిపారు. చివరి పరీక్షలు అక్టోబర్ 29 నుంచి పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నంబర్ 9440165127 ను సంప్రదించాలని కోరారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన నూతన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గట్టు నూతన కమిటీ నీ ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు మేడిశెట్టి బాలస్వామి గద్వాల పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు ఆలూరు బిలకంటి రాము , పట్టణ ఉపా ధ్యక్షు డు బోయిలగూడెం రాము , పట్టణ యువజన సం ఘం అధ్యక్షుడు బాల వెంకటరమణ, కేటిదొడ్డి మండల అధ్యక్షుడు రఘుకుమార్ శెట్టి , జిల్లా యూత్ అధ్యక్షుడు మాచర్ల వినోద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అనంతరం ఏకగ్రీవంగా గట్టు మండల అధ్యక్షుడుగా శ్రీకాంత్‌ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పల్ల వీరేష్ కోశాధికారుగా పల్ల భీమేష్, గౌరవ అధ్యక్షులు మొతుకు నరసయ్య, ఉపాధ్యక్షులుగా చందుకూరి రాఘవేంద్ర , వెంకటేష్, సలహా దారులు ఇటుకు ఆంజనేయులు , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే దోపిడీలకు విముక్తి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజా పోరాటాల ద్వారానే పీడిత ప్రజలకు దోపిడీ , పీడనల నుంచి విముక్తి లభిస్తుందని, భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్నప్పటి నుంచి లౌకిక భావాలతో విస్తృతమైన ప్రజా పోరాటాల ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కులం మతం ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరినీ సంఘటితం చేసి పోరాడారని అన్నారు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్ర వక్రీకరణలు విభజన విద్వేష రాజకీయాలతో బ్రిటిష్ వారిని మించి నియంతృత్వంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. భగత్‌సింగ్ ఆశయాలకు భిన్నంగా పాలన నడిపించడమే కాకుండా మళ్లీ భగత్ సింగ్ వారసులం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. దోపిడీ పీడనకు వ్యతిరేకంగా ప్రజలందరినీ ఐక్య విస్తృత ప్రజా ఉద్యమాల ద్వారా స్వాతంత్రోద్యమ కాంక్షను పెంచారని అన్నారు. ప్రజా పోరాటాలు వ్యక్తితో ప్రారంభమై ఒక వ్యక్తితో ముగిసేవి కాదని, సమాజంలో దోపిడీ, పీడన ఉన్నంతవరకు పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్న భగత్‌సింగ్ స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు చేస్తున్న శ్రమ దోపిడీ, పీడనలకు, విభజన రాజ కీయాలకు వ్యతిరేకంగా ప్రజలు, కార్మిక వర్గం ఉద్యమి ంచాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద యుద్ధాల దోపిడీ , పీడనల నుంచి మానవజాతి సామాజిక వ్యవస్థను నెల కొల్పడమే అంతిమ లక్ష్యంగా జీవితాంతం పోరాడిన భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజలపక్షాన చివరిదాకా నిలిచి సీపీఐ(ఎం) పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ , కార్మికులు డ్యాం అంజి , తిమ్మప్ప , తిరుమలేష్ , వెంకట్రామయ్య , మహేందర్ , పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో భగత్ సింగ్ 94 వర్ధంతి సందర్భంగా ఆదివారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు , ప్రఖ్యాత ఉద్యమకారుడు అని, ఆయన 28 సెప్టెంబర్, 1907లో లాయర్ జిల్లా బంగా గ్రామంలో సర్దార్ కిషన్‌సింగ్, విద్యావతి దంపతులకు జన్మిం చారని అన్నారు. భారత్లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో భగత్ సింగ్ జన్మించాడని, యుక్త వయసులోనే సామ్యవాదమునకు ఆకర్షితుడయ్యాడన్నారు. భగత్ సింగ్ తన మూడేళ్ల వయసులో తండ్రితో కలిసి పొలానికి వెళ్లడం జరిగిందని, అక్కడ భగత్ సింగ్ ఆడుకుంటూ చిన్న చిన్న గడ్డిపరకలు నాటేవాడని, దాన్ని చూసి తండ్రి ఎందుకు నాన్న గడ్డిపరకలు నాటుతున్నవని అడిగితే అప్పుడు భగత్‌సింగ్ తుపాకులు నాటుతున్న, చెట్లు పెరిగి, తుపాకులు మొలుస్తాయి నాన్న అని సమాధానం చెప్పాడు అన్నారు. దీంతో భగత్ అంటే విప్లవం అని అర్థమని, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగ్ అని చెప్పారు. భారత, బ్రిటన్ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ 64 రోజులు దీక్ష చేపట్టడం ద్వారా ప్రజల నుంచి విపరీతమైన మద్దతును కూడ కట్టుకున్నాడని అన్నారు. భగత్‌సింగ్ తో పాటు రాజగురు, సుకుదేవ్‌లు బ్రిటిష్ పాలన , దోపిడిని అరికట్టడానికి అనేక ఉద్యమాలు చేసి విద్యార్థులకు, యువకులకు స్ఫూర్తిగా నిలిచి, వారిని చైతన్య వంతులుగా చేశారని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు లాల లజపతిరాయ్ హత్య నేపథ్యంలో ఒక పోలీసు అధికారుల్ని చంపడం వలన భగత్ సింగ్ ను రాజ్‌గురు, సుఖదేవ్ లకు ఉరి శిక్ష విధించడం జరిగిందని, అయినా భయపడకుండా చిన్న వయస్సు లోనే ఉరుకోయను ముద్దాడుతూ 23 మార్చి 1931 లో మరణించారన్నారు. భగత్‌సింగ్ ఆశయాలను, ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పేరు కృష్ణ, మాజీ నాయకులు భరణి, ధరూర్ రవి, నాయకులు వీరేష్,అంజి పాల్గొన్నారు.

భగత్ సింగ్ త్యాగం మరువలేనిది..

- ప్రజాఫ్రంట్ రాష్ట్రకో కన్వీనర్

దేశ స్వేచ్ఛ స్వాతంత్రం కోసం ఆనాడు బ్రిటిష్ పాలకుల కర్కష నిరంకుశత్వానికి వ్యతిరేక ంగా పోరాటాలు చేసిన భగత్ సింగ్, రాజుగురు, సుక్ దేవుల త్యాగం మరువలేనిదని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ చిన్ననాటి నుంచి జరిగే అరాచకాలు కళ్లార చూసి చలించి పోరాటాన్ని సలిపారు లాహెూర్ సంఘటన గాని లాలాలచిపతిరాయ్ హత్య బ్రిటిష్ అరాచకత్వాలు అంతో ఇంతో కాదని, బతికున్న మనుషుల శరీరాలను సచ్చిన శవాల చర్మాలను వలసినటు ప్రజల పై హింసను ప్రేరేపించారని, వీటన్నిటిని రూపు మాపడం కోసం తను మిలిటెంట్ ఉద్యమాలు చేశారన్నారు. భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవులను కుట్రపూరితంగానే కేసులు బనాయించి ఉరి తీయాల్సిన తేదీన కాకుండా ముందు రోజే దొంగ చాటున ఉరి తీశారని అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ జిందాబాద్ అంటూ నినాదాలతో జైలు దద్దరి ల్లింది.. భగత్ సింగ్, రాజు గురు, సుక్ దేవుల ఉరితీత దేశంమొత్తం ఆర్త నాదాల ధ్వని వినిపించిందన్నారు భగత్‌సింగ్, రాజు, సుకుదేవుల కలలుగన్న స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని, దేశ భవిష్యత్ విద్యార్థి యువతరంపై ఉందన్నారు. దేశంలోని సమస్యలు, అరా చకత్వాలను ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నాగన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్య దర్శి జమ్మిచేడు కార్తీక్, పీ వై ఎల్ జిల్లా అధ్య క్షులు దానయ్య, జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ, భరత్ హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి భగత్‌సింగ్

- సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు

భగత్‌సింగ్ రాజుగూరు సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా భారత కమ్యునిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ విప్లవ వీరుడు షహీద్ సర్దార్ భగత్ సింగ్ దేశం కోసం ఉరి తాడును ముద్దాడి ప్రాణా లను సైతం తృణ ప్రా యంగా అర్పించారని అన్నారు. నాటి పరా యిపా లనకు దోపిడీకి వ్యతిరేకంగా నిస్వార్థంగా పో రాడిన త్యాగధనుడు భగత్‌సింగ్ అని అన్నారు. నాడు పరాయి పాలకులు మనకు పిడనగా కొనసాగితే నేడు స్వదేశ పాలకులు పీడనకు పాల్పడు తున్నారని, భగత్‌సింగ్ చరిత్రను లేకుండా చేస్తూ, ఆయనను దేశ ద్రోహిగా పేర్కొనడం దుర్మార్గం అన్నారు. భగత్ సింగ్ ఐడియాలజీ సిద్ధాంతాలు నచ్చని అధికారంలో ఉన్న కేంద్ర పార్టీ ఆయన మీద కుట్రలు పన్ని విష ప్రచారాన్ని చేయడం సిగ్గుచేటని అన్నారు. మతా లకతీతంగా భగత్‌సింగ్ మానవు లందరూ ఒకటే అని చెప్పితే నేడు కాదుకాదు మతాల కుంపటి పెట్టి మనుషులు వేరువేరని చిత్రీకరి స్తున్నారన్నారు. ఆయన మార్గంలో దేశప్రజలు నడవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆయన ఆశయాలు ఇంకా సంపూర్ణంగా సిద్ధించలేదని, భగత్ సింగ్ ఆశయాలు నెరవేరే వరకు పోరాటం కొనసా గించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు ఫరేష్ బాబు జిల్లా నాయకులు ఏల్యూరు రంగన్న, ప్రవీణ్, పరమేష్, రైల్వే ఎంప్లాయ్ తిమ్మప్ప, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు తటికుంట వెంకటేష్, నాగన్న, ఆటో రామన్న తదితరులు పాల్గొన్నారు.





ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- అలంపూర్

ఆశా కార్యకర్తలు చేస్తున్న పోరాటాన్ని ముందస్తు అరెస్టులతో ఆపలేరని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీ. రాజు అన్నారు. ఆదివారం అలంపూర్ పట్టణంలోని కేవీపీఎస్ కార్యాలయంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 24న సోమవారం రోజు చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. చలో అసెంబ్లీని అడ్డుకునేందుకుగాను పోలీసులు జిల్లాలో ఆశా కార్యకర్తలను ముందస్తుగా ఆశా కార్యకర్తలను అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడం తగదని, ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పోలీసులు ఆశా కార్యకర్తల ఇండ్ల దగ్గరికి వెళ్లి ఆశా కార్యకర్తలని బలవంతంగా పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి నిర్బంధించడం సరికాదని, అక్రమ ముందస్తు అరెస్టులతో ఆశా కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే నిరసన తెలిపే హక్కు కార్మిక వర్గానికి ఉందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతిలో పోలీసులు వ్యవహరించడం సరికాదని అన్నారు. గతంలో అధికారంలోని కేసీఆర్ ప్రభుత్వం కార్మిక వర్గ సమస్యలను పరిష్కరించకుండా నియంతృత్వ పాలన కొనసాగించినందుకు అధికారానికి దూరమయ్యారన్నారు. ఇదే పద్ధతి అవలంబిస్తే అదేగతి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 18వేలు ఇస్తామని, ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, అనేక రకాల మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శించారు. సమస్యలు పరిష్కారం చేయకపోవడంతో పలమార్లు దరఖాస్తులు ఇచ్చిన సమస్యలను పరిష్కరించకపోవడంతో చలో అసెంబ్లీకి పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. 6 గ్యారంటీల అమలుతోపాటు రేవంత్ రెడ్డి ఏడవ గ్యారెంటీ అయిన ప్రజాస్వామ్య హక్కులు కాపాడుతామని, నియంతృత్వ ధోరణులు అవలంభిం చమని వాక్ స్వతంత్రాన్ని కాపాడుతామని హామీ ఇచ్చారని అన్నారు. సీఎం ఏడవ గ్యారెంటీ ముందస్తు అరెస్టులు చేయడంప్రజాస్వామ్య హక్కులను కాల రాయడ మవుతుందన్నారు. ఆశా కార్యకర్తల న్యాయమైన కోరికలు నెరవే ర్చాలని కోరారు. అరెస్టు చేసిన ఆశా కార్యకర్తలను తక్షణమే వదిలిపెట్టి వారి న్యాయమైన కోరికలు నెరవేర్చాలని, లేనిచో కార్మిక వర్గాన్ని ప్రజలను సంఘటితం చేసి రాష్ట్ర ప్రభు త్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు నరసింహ, అయ్యప్ప, , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి నీళ్లతో.. ఆరోగ్య ప్రయోజనాలు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరాన్ని వివిధ సమస్యల నుంచి కాపాడవచ్చు. ఆరోగ్యకరమైన జీవితాన్ని నిలబెట్టడానికి అవస రమైన మందులు, పోషకాలు కొబ్బరి నీటిలో ఉన్నాయి. పిల్లలు నుంచి గర్భిణులు, వృద్ధులు ప్రతి ఒక్కరూ కొబ్బరి నీళ్లను తాగ వచ్చు. కొబ్బరి నీటి తీపి, గింజ లాంటి రుచి నిజానికి చాలా రి ఫ్రెష్ ఓదార్పు నిస్తుంది. ఖని జాలతో కొబ్బరి నీరు సమృద్ధిగా ఉంటుంది: కొబ్బరి నీటిలో విట మిన్, ఖనిజ గుణాలు ఉన్నాయి.కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి ఎన్నో ప్రయో జనాలను అందిస్తాయి. శరీరంలోని ముఖ్యమైన పోషకాల మధ్య సమతుల్యతకు సహాయపడతాయి.

కొబ్బరి నీటిలో పోషకాలు..

- పొటాషియం- రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది.
- గ్లూకోజ్- శక్తిని అందిస్తుంది.
- విటమిన్ సీ - రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది.
- మెగ్నీషియం- కండరాలు, నాడీ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.
- రాగి - శరీరానికి ఎర్ర రక్త కణాలు ఏర్పడటానికి సహాయపడుతుంది.
- సైటోకినిన్స్, లారిక్ ఆమ్లం - వృద్ధాప్య ప్రక్రియను తగ్గిస్తుంది .
- క్యాన్సర్ కణాల అభివృద్ధి
- యాంటీఆక్సిడెంట్లు : ఏ రకమైన కణాల నష్టాన్ని నిరోధిస్తుంది లేదా ఆలస్యం చేస్తుంది.

కొబ్బరి నీళ్లతో ప్రయోజనాలు

శక్తి, శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది..

శారీరక శ్రమ సమయంలో మనం కోల్పోయే ఖనిజాలు, ద్రవాలను భర్తీ చేయడానికి కొబ్బరి నీరు ప్రసిద్ధి చెందింది. ఇందులో పొటాషియం, కాల్షియం మరియు క్లోరైడ్ అధికంగా ఉంటుంది, ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి, తిరిగి నింపడానికి, చైతన్యం నింపడానికి సహాయపడుతుంది.

జీవక్రియ రేటు పెంచుతుంది..

కొబ్బరి నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది, ఇది చక్కెరను చాలా వేగంగా దహించడానికి సహాయపడుతుంది. తత్ఫలితంగా, ఒక వ్యక్తి శరీరంలో ఇన్సులిన్ స్థాయి వేగంగా బరస్ అవుతుంది. దీంతో ఒక వ్యక్తికి ఎక్కువ శక్తి ఉంటుంది. వేగంగా కొవ్వును కోల్పోతుంది.

కిడ్నీ స్టోన్‌ను నివారిస్తుంది..

పొటాషియం ఉన్నందున కొబ్బరి నీరు మూత్రపిండాల్లో రాళ్లను కరిగించడంలో సహాయపడుతుంది. ఇది మూత్రంలో ఆల్కలైజ్ చేయడంలో , మూత్రపిండాల రాళ్ల ఏర్పడకుండా నిరోధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

జీర్ణక్రియకు కొబ్బరి నీరు మంచిది ..

ఇందులో చక్కెర మరియు ఎలక్ట్రోలైట్ల రూపంలో సులభంగా జీర్ణమయ్యే కార్బోహైడ్రేట్లు ఉంటాయి. కొబ్బరి నీరు ఫోలిక్ యాసిడ్, ఫాస్ఫేటేస్, కాటలేస్, డీహైడ్రోజినేస్, డయాస్టేస్, పెరాక్సిడేస్, ఆర్ఎన్ఏ పాలిమరేసెస్ వంటి బయోయాక్టివ్ ఎంజైమ్‌లతో కూడి ఉంటుంది. ఈ ఎంజైములు సులభంగా జీర్ణక్రియ, జీవక్రియకు సహాయపడతాయి. కొబ్బరి నీటిలో కాల్షియం, మాంగనీస్, జింక్ వంటి ఖనిజాలు ఉన్నాయి. ఇది రిబోఫ్లేవిన్, థియామిన్, పిరిడాక్సిన్, ఫోలేట్స్ వంటి విటమిన్ బీ మంచి మూలం.

మూత్రవిసర్జనకారి..

మూత్ర ప్రవాహాన్ని వేగవంతం చేస్తున్నందున కొబ్బరి నీరు మూత్ర విసర్జనకారిగా ఉంటుంది. కొబ్బరి నీళ్ల నిమ్మరసంతో కలిపి నిర్జలీకరణానికి సహాయపడటమే కాకుండా, పిల్లలలో పేగు పురుగులను నయం చేయడానికి సహాయపడతాయి. రక్తపోటును తగ్గిస్తుంది. కొబ్బరి నీటిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. తక్కువ మొత్తంలో సోడియం ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించడానికి సహాయపడుతుంది.

కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మంచిది..

కొబ్బరి నీరు హెచ్‌డిఎల్ (మంచి) కొలెస్ట్రాల్‌ను పెంచడానికి సహాయపడుతుందని ఇటీవల కొన్ని అధ్యయనాలు కనుగొన్నాయి. మంచి హృ దయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అద్భుతమైన సహజ చికిత్సగా చేస్తుంది.

మైగ్రేన్ నొప్పిని పరిష్కరిస్తుంది..

కొబ్బరి నీటిలో ఉన్న మెగ్నీషియం మైగ్రేన్ నొప్పితో బాధపడేవారికి రక్షకునిగా వస్తుంది.

రక్తపోటు రోగులకు ప్రయోజనకారి..

అధిక రక్తపోటు ఉన్నవారికి కొబ్బరి నీరు చాలా అవసరం. విటమిన్ సి తో పాటు ఖనిజాలు (పొటాషియం, మెగ్నీషియం) రక్తపోటు ఆరోగ్యకరమైన పరిమితిలో ఉందని నిర్ధారిస్తుంది.

చర్మానికి కలిగే ప్రయోజనాలు..

కొబ్బరి నీరు చర్మాన్ని దద్దుర్లు మరియు చర్మ వ్యాధుల నుండి రక్షిస్తుంది. అలాగే, పొడవాటి, ఆరోగ్యకరమైన మెరిసే జుట్టును ఇస్తుంది. ఇది నెత్తిని హైడ్రేట్ చేస్తుంది, తద్వారా జుట్టుకు అవసరమైన పోషణ లభిస్తుంది.

తక్కువ కేలరీల పానీయం..

ప్రాసెస్ చేసిన పండ్ల రసం, ఎరేటెడ్ పానీయాలు , తియ్యటి పానీయాలకు కొబ్బరి నీరు అనువైన, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. దీనిలో చక్కెర కేలరీలు తక్కువగా ఉండటం వల్ల, కొబ్బరి నీరు డయాబెటిక్ రోగులకు అద్భుతమైన ఔషధంగా చెప్పవచ్చు.

బరువు తగ్గడానికి కొబ్బరి నీరు..

తక్కువ కేలరీల పానీయం కావడం వల్ల, కొబ్బరి నీరు కొన్ని అదనపు కిలోలు కోల్పోవాలి. అనుకొనే వారికి అద్భుత పానీయం.

నేచురల్ స్పోర్ట్స్ డ్రింక్..

కొబ్బరి నీటి లో సహజ ఎలక్ట్రోలైట్లు కలవు. క్రీడాకారులు చాలా మంది కొబ్బరి నీళ్లను సహజ పానీయంగా తీసుకొంటారు.

వేసవిలో కొబ్బరి నీరు..

కొబ్బరి నీరు ఆకుపచ్చ కొబ్బరికాయల లోపల ఉన్న స్పష్టమైన ద్రవం నుంచి తయారవుతాయి. ఇది పరిపక్వ కొబ్బరికాయ లోపల ఉన్న నీరు మాంసం నుంచి తయారవుతుంది. కొబ్బరి నీటిలో 95 శాతానికి పైగా నీరు ఉంది.